ఏకలవ్య పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



రుణమాఫీపై అందమైన కట్టుకథలు



# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 53 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 22 ఫిబ్రవరి 2025






## పదేళ్లుగా పాలమూరు ప్రాజెక్టులను
# ఎందుకు పూర్తి చేయలేదు

● కెసిఆర్, మోడీ, నా పాలనపై చర్చచేద్దాం ● కెసిఆర్, కిషన్ రెడ్డిలకు సిఎం రేవంత్ బహిరంగ సవాల్ ● పాలమూరు ప్రాజెక్టులను ఎండబెట్టిన ఘనత కెసిఆర్‌దే ● ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తా ● మెడికల్ కాలేజీకి చిట్టెం నర్సిరెడ్డి పేరు ఖరారు ● నారాయణపేట జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

**నారాయణపేట,21 (పిసిడబ్ల్యూ న్యూస్):** పదేళ్ల బీఆర్ఎస్ పాలన ..11 ఏళ్లు మోదీ పాలన.. ఏడాది కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సిఎం రేంవత్ అన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి చర్చకు రావాలని అన్నారు.చర్చలో తాను ఓడితే ముక్కు నేలకు రాస్తానని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలకు ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.ప్రజాపాలన బాగలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యగాలు ఇచ్చాం. .21 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేశామని చెప్పారు. పరిశ్రమలు ,ప్రాజెక్టులు రాకుండా బీఆర్ఎస్,బీజేపీ అడ్డుకుంటుందని మండిపడ్డారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత మక్తల్, నారాయణపేట్ ,కొడంగల్ ప్రాజెక్టులను మొదలు పెట్టానన్నారు. కేసీఆర్ గట్టిగా కొడతానంటున్నావ్.. గట్టిగా కొట్టడానికి అది పుల్లా.. ఆఫా.. కొట్టాలనుకుంటే ముందుగా మీ బిడ్డను ,కొడుకును, అల్లుడిని కొట్టు..మమ్మల్ని కొడితే మా కార్యకర్తలు ఊరుకుంటారా? ఇచ్చిన హామీలను ఐదేళ్లలో పూర్తి చేసే బాద్యత నాదే అని రేవంత్ అన్నారు. గత పాలకులు పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం

వివరాలు 2లో



- పవార్‌కు చేయి అందించి.. మంచినీళ్లు ఇచ్చిన మోడీ

## మరాఠీ సాహిత్య సమ్మేళనంలో
# ఆసక్తికర ఘటన

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ రాజధాని దిల్లీలో జరుగుతున్న 98వ అఖిల భారత మరాఠీ సాహిత్య సమ్మేళనంలో ఆసక్తికర ఘటన జరిగింది. విజ్ఞాన్ భవన్ వేదికగా జరుగుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎన్సీపీ అధినేత శరద్ పవార్ నడుమ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. శరద్ పవార్ కుర్చీలో కూర్చోవడానికి మోదీ సాయం చేయడంతో పాటు, తన చేతితో స్వయంగా గ్లాసులో నీళ్లు నింపి పవార్‌కు అందించారు. దీంతో అక్కడున్న వారంతా చప్పట్లతో హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ పాల్గొన్నారు. మరాఠి భాషకు

వివరాలు 2లో

## కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎంఎల్ఎ కోనేరు కోనప్ప



## భూపాలపల్లి కోర్టు
# ఉత్తర్వులను కొట్టివేయాలి

☛హైకోర్టును ఆశ్రయించిన కేసీఆర్, హరీశ్‌రావు

**హైదరాబాద్,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** మేడిగడ్డ బ్యారేజీ కుంగిన వ్యవహారంలో భారాస అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. రాజలింగ మూర్తి ఫిర్యాదు మేరకు భూపాలపల్లి కోర్టు విచారణకు స్వీకరించి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. భూపాలపల్లి జిల్లా కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని కోరుతూ కేసీఆర్, హరీశ్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. విచారణ సందర్భంగా కేసీఆర్, హరీశ్‌రావు తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ జిల్లా కోర్టుకు విచారణార్హత లేకున్నా



ఉత్తర్వులు జారీచేసినట్లు చెప్పారు. భూపాలపల్లి జిల్లా కోర్టులో ఫిర్యాదు చేసిన రాజలింగమూర్తి మృతి చెందినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మీడియా ద్వారా తనకు ఈ విషయం తెలిసిందని న్యాయమూర్తి చెప్పారు.

వివరాలు 2లో




## కృష్ణా యాజమాన్య బోర్డు భేటీ వాయిదా

☛ఎపి హాజరకాక పోవడంతో నిర్ణయం

**హైదరాబాద్,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కృష్ణా నది యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం వాయిదా పడింది. సమావేశానికి తాము హాజరుకాలేమని, వాయిదా వేయాలని ఏపీ అధికారులు కోరారు. దీంతో సమావేశాన్ని సోమవారానికి బోర్డు వాయిదా వేసింది.

వివరాలు 2లో

## ఒక్కరోజు కూడా కాలేదు...
# అప్పుడే విమర్శలా..?

☛మాజీ సిఎం అతిశీ వ్యాఖ్యలపై సిఎం రేఖాగుప్తా మండిపాటు






## చైనాలో కొవిడ్ మాదిరి కొత్త వైరస్ గుర్తింపు !

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):**చైనాలో కొవిడ్ మాదిరిగా ఉన్న కొత్త వైరస్‌ను పరిశోధకులు గుర్తించారు. జంతువుల నుంచి మానవులకు సంక్రమించే ముప్పు ఉన్నట్టు భావిస్తున్నారు. గబ్బిలాల్లో గుర్తించిన ఈ కొత్త వైరస్‌ను హెచ్‌కేయూకోవ్ 2 గా పేర్కొన్నారు. ఇది కొవిడ్ 19 కి కారణమైన సార్స్ కొవి2 ను పోలి ఉన్నట్టు పరిశోధనల్లో గుర్తించినట్టు హాంకాంగ్‌కు చెందిన సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ పత్రిక తన కథనంలో పేర్కొంది.

వివరాలు 2లో

# జర్నలిస్టులకి ఆరోగ్య జీవిత బీమా: భట్టి విక్రమార్క

**హైదరాబాద్,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):**జర్నలిస్టులకి హెల్త్ ఇన్సూరెన్సు కల్పించడంతో పాటు జీవిత బీమా కల్పించేదానిపై ప్రభుత్వంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం బడ్జెట్ లో తగిన నిధులు కేటాయిస్తామన్నారు. ఇళ్ల స్థలాల సమస్యను ఏం చేయాలనే దానిపై ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో హైదరాబాద్ యూనియన్ అఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యూజే- టీడబ్ల్యూజేఎఫ్ ) 2025 డైరీని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్ యూజే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, జగదీష్ జర్నలిస్టుల సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా జర్నలిస్టుల హెల్త్ కార్డులు పనిచేయడం లేదని చెప్పారు. జర్నలిస్టుల కుటుంబాలకి ప్రతి ఏడాది రూ.10 లక్షల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు.ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ స్కీం లో జర్నలిస్టుల హెల్త్ స్కీం కలిపి అన్ని ప్రైవేటు , కార్పొరేట్ ఆసుపత్రుల్లో జర్నలిస్టులకు ఉచిత వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతు



ల కోసం రైతు బీమా అమలు చేస్తున్నారని,

వివరాలు 2లో



## ఎల్ఆర్ఎస్ పేరుతో రూ.50 వేల కోట్ల దోపిడీ: బండి సంజయ్

**హైదరాబాద్,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు బిజెపి వైపే ఉన్నారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. మొదటి ప్రాధాన్యతా ఓటుతోనే మూడు ఎంఎల్ సి సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేసిందని దుయ్యబట్టారు. పెద్దపల్లిలో బండి

వివరాలు 2లో

## మరాఠీ సాహిత్య సమ్మేళనంలో ఆసక్తికర ఘటన

(మొదటి పేజీ తరువాయి)

కొన్ని నెలల క్రితం కేంద్రం శాస్త్రీయ భాష హోదా కల్పించింది. ఈ నేపథ్యంలో దాదాపు 71 ఏళ్ల తర్వాత ఢిల్లీ వేదికగా రెండోసారి ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. తొలిసారి జవహర్‌లాల్ నెహ్రూ ఢిల్లీలో మరాఠా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా శరద్ పవార్.. మోదీని ప్రశంసించారు. కార్యక్రమానికి ఆహ్వానించినప్పుడు వెంటనే కాదనకుండా అంగీకరించారని తెలిపారు. మరాఠీకి ఉన్నత భాష హోదా ఇవ్వడంలో ప్రధాని మోదీ పాత్ర కీలకం అంటూ కొనియాడారు. తన ప్రసంగం ముగించుకుని వచ్చి కుర్చీలో కూర్చొనే క్రమంలో ఈ అరుదైన సన్నివేశం చోటుచేసుకుంది.

## భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఫిర్యాదు చేసిన వ్యక్తి మృతిచెందితే ఈ పిటిషన్‌పై ఎలా విచారణ చేపడతామని ప్రశ్నించారు. ఫిర్యాదుదారు మృతి చెందినా విచారణ కొనసాగించాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోరారు. ఈ మేరకు సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులు ఉన్నాయన్నారు. వాదనలు వినిపించేందుకు గడువు ఇవ్వాలని కోరారు. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేశారు.

## కృష్ణా యాజమాన్య బోర్డు భేటీ వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు సమాచారం అందించామని అధికారులు వెల్లడించారు. కాగా, శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి కృష్ణా నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా తరలిస్తున్నదని, వెంటనే అడ్డుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేశారు. రెండు ప్రాజెక్టుల పరిధిలో 35 చోట్ల టెలిమెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో బోర్డు చైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన శుక్రవారం మధ్యాహ్నం సమావేశం ఏర్పాటు చేసింది. అయితే ఏపీ విజ్ఞప్తితో సమావేశం వాయిదాపడింది. అయితే కృష్ణా, గోదావరి జలాలను ఏపీ తరలించుకుపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించిన విషయం తెలసిందే. 666 టీఎంసీలకు గాను ఏపీ ఇప్పటికే 657 టీఎంసీలను వినియోగించుకున్నదని, తెలంగాణకు 343 టీఎంసీలకు గాను 220 టీఎంసీలు మాత్రమే వినియోగించుకోవడం ప్రభుత్వ అసమర్థతేనని మండిపడ్డారు. ఇప్పటికైనా సర్కారు కండ్లు తెరిచి రైతుల పంటలు కాపాడలంటే తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు నీటి విడుదలను వెంటనే బంద్ చేయించాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎంఎల్ఏ కోనేరు కోనప్ప

**హైదరాబాద్, 21 (పిసిడబ్ల్యూ న్యూస్):**సిర్పూర్ కాగజ్‌నగర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఇకపై ఏ పార్టీలో చేరకుండా స్వతంత్రంగా ఉంటానని ఆయన తెలిపారు. గతంలో బిఆర్ఎస్ నేత అర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన వ్యాఖ్యల వల్లే తాను బిఆర్ఎస్ పార్టీని వీడినట్లు ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీని, కెసిఆర్‌ను తాను ఎప్పుడూ విమర్శించలేదని ఆయన స్పష్టం చేశారు. తాజాగా జరుగుతున్న గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బిఎస్పీ అభ్యర్థికి మద్దతు ప్రకటిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. గతేడాది మార్చి 6వ తేదీన కోనేరు కోనప్ప సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అంతకుముందు కోనప్ప 2014 ఎన్నికల్లో బిఎస్పీనుంచి పోటీ చేసి నాటి బిఆర్ఎస్ అభ్యర్థి కావేటి సమ్మయ్యపై విజయం సాధించారు. ఎన్నికల తర్వాత అధికార బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం 2018లో బిఆర్ఎస్ నుంచి పోటీ చేసి మరోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. 2023లో జరిగిన ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి పాల్వాయి హరీశ్ చేతిలో ఓటమిపాలయ్యారు. ఆ ఎన్నికల్లో తనపై బిఎస్పీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను బిఆర్ఎస్‌లో చేర్చుకోవడంతో అసంతృప్తికి గురైన కోనప్ప సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఏడాది గడవకుండానే కోనప్ప కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఇటీవల సిర్పూర్ కాగజ్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్‌లో నెలకొన్న విభేదాలు రచ్చకెక్కాయి.



## పదేళ్లుగా పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 'పదేళ్ల పాటు ఏ గ్రామంలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించింది. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు. అంతకు ముందు ఎంపీగా గెలిపిస్తే.. ఏ నాడూ పాలమూరు గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించలేదు. తెలంగాణ సాధించుకున్న తర్వాత కూడా ఈ జిల్లాకు న్యాయం జరగలేదు. గతంలో కొందరు సీఎంలు పాలమూరు పేరు చెప్పి రాజకీయం చేశారు కానీ, జిల్లాకు చేసిందేమీ లేదు. భీమ, నె÷-టటెంపాడు, కోయిల్‌సాగర్, సంగంబండం, కల్వకుర్తి ప్రాజెక్టుల పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదు. పదేళ్లలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఇవాళ చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదు. వైఎస్ఆర్, జగన్ పోతిరెడ్డిపాడు ద్వారా కృష్ణా నీళ్లు రాయలసీమకు తరలించుకుపోతుంటే కేసీఆర్ నోరెత్తలేదు. నా మీద పగతో మక్తల్-నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టును పక్కన పడేశారు.ప్రజా పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు, 12 ఏళ్ల నుంచి మోదీ ప్రధానిగా ఉన్నారు, 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే ముఖ్యమంత్రిగా నేను సిద్ధం. గత పదేళ్ల పాలనపై చర్చిద్దాం.. చర్చలో ఓడితే ముక్కు నేలకు రాస్తా. పదేళ్లలో ఏమీ చేయని వాళ్లు ఏడాదిలోనే కాంగ్రెస్ ఏమీ చేయలేదని అంటున్నారు. పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు, పరిశ్రమలను అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారు. మోసగాళ్ల మాటలు విని భూసేకరణను అడ్డుకోవద్దు. భూమి కోల్పోయిన వారికి మంచి పరిహారం ఇచ్చి న్యాయం చేసే బాధ్యత నాదని సీఎం అన్నారు. ఇకపోతే ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధి కోసం ఎన్ని వేల కోట్లయినా ఖర్చుచేస్తానన్నారు. నారాయణపేట జిల్లా అప్పకపల్లిలో మెడికల్ కాలేజీ,హాస్టల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్..70 ఏండ్ల తర్వాత మహబూబ్ నగర్ జిల్లా వ్యక్తికి సీఎం అయ్యే అవకాశం వచ్చింది. జిల్లా అభివృద్ధి కోసం చేయాల్సినవన్నీ చేస్తా. నా జిల్లా అభివృద్ధి కోసం ఎన్నివేల కోట్ల రూపాయలైనా రాష్ట్ర బడ్జెట్లో కేటాయిస్తా. జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటా. ఇక్కడి మెడికల్ కాలేజీకి చిట్టెం నర్సిరెడ్డి పేరు పెట్టాలని అదేశిస్తున్నా అని రేవంత్ అన్నారు. ఇక్కడి ఎమ్మెల్యే పర్ణికా ఓ డాక్టర్ కావడం ఇక్కడి మెడికోల అదృష్టమన్నారు. మీ అవసరాలు ఎంఎల్ఏ కు చెప్పాల్సిన పనిలేదు. ఈ వృత్తి ఓ మానవీయ దృక్పథంతో చేయాల్సిన పని. ఇక్కడి పారా మెడికల్ సిబ్బందికి మిడిల్ ఈస్ట్ లో చాలా డిమాండ్ ఉంది.. ఆ కోవలో కూడా మీ ఉపాధి కోసం ప్రభుత్వం ఆలోచిస్తుంది. జీవితంలో ఇది చాలా కీలక సమయం.. మీరు వినియోగించుకుని చదువులో రాణించాలి. పేదలకు నాణ్యమైన వైద్యం అందాలి. మారుమూల గ్రామాల పేదలకు వైద్య సేవలందిస్తాం. టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ లేకుండా గొప్ప డాక్టర్లు కాలేరు. అద్దాల మేడలు అభివృద్ధి కాదని అంబేద్కర్ చెప్పారు. మెడికల్ కాలేజీలకు నిధుల లోటు రానివ్వం అని రేవంత్ అన్నారు.

## ఒక్కరోజు కూడా కాలేదు...అప్పుడే విమర్శలా..?

- మాజీ సిఎం అతిశీ వ్యాఖ్యలపై సిఎం రేఖాగుప్తా మండిపాటు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):**భాజపా ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చలేదంటూ ఢిల్లీ మాజీ సీఎం ఆతిశీ చేసిన విమర్శలను కొత్త సీఎం రేఖా గుప్తా తిప్పికొట్టారు. ఒక్కరోజుకే విమర్శలు చేయడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ 15 ఏళ్లు, ఆప్ 13 ఏళ్లు ఢిల్లీని పాలించాయి. ఇన్నేళ్లపాటు మీరేం చేశారో చూసుకోకుండా.. అధికారంలోకి వచ్చి ఒక్కరోజు కూడా కానీ మాపై విమర్శలు చేస్తారా.. మొదటిరోజే మేం క్యాబినెట్ సమావేశం జరిపాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయుష్మాన్ భారత్ యోజనను అందుబాటులోకి తీసుకువచ్చాం. దాంతో ప్రజలకు రూ.10లక్షల మేర వైద్యసహాయం అందనుంది.ఈ పథకాన్ని ఆప్ అమలు చేయలేదు. మమ్మల్ని ప్రశ్నించే హక్కు వారికి లేదు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఢిల్లీ తన హక్కులన్నీ పొందుతుంది. ముందు మీరు మీ పార్టీ గురించి చూసుకోండి. ఎంతోమంది మీ పార్టీని వీడాలని చూస్తున్నారు. కాగ్ రిపోర్ట్‌ను అసెంబ్లీలో పెడితే అందరి జాతకాలు బయటపడతాయని ఆందోళన చెందుతున్నారని రేఖ దుయ్యబట్టారు. ఢిల్లీలో మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థికసాయం అందించే పథకాన్ని మొదటి క్యాబినెట్ సమావేశంలో ఆమోదిస్తామని భాజపా హామీ ఇచ్చిందని, కానీ మొదటిరోజే దానిని ఉల్లంఘించిందని ఆతిశీ విమర్శించారు. దీనిపైనే సీఎం స్పందన వచ్చింది. నిన్న రామ్‌లీలా మైదానంలో భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో ఢిల్లీ 9వ ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణం చేసిన సంగతి తెలిసిందే. ప్రమాణ కార్యక్రమం ముగిసిన వెంటనే ఆమె సచివాలయానికి వెళ్లి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 నాటికి అర్హులైన మహిళల బ్యాంకు ఖాతాల్లో నెలవారీ ఆర్థిక సహాయం రూ.2,500 జమ చేస్తామని తెలిపారు. ఢిల్లీ అభివృద్ధి కోసం ఒక్కరోజు కూడా వృథా చేయకుండా శ్రమిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న 14 కాగ్ రిపోర్టులను అసెంబ్లీ తొలి సమావేశాల్లోనే సభలో ప్రవేశపెడతామని చెప్పారు. ఆమె అధ్యక్షతన ఢిల్లీ సచివాలయంలో గురువారం రాత్రి 7 గంటల సమయంలో తొలి మంత్రివర్గ భేటీ జరిగింది. అనంతరం మంత్రులందరితో కలిసి యమునా ఘాట్ వద్దకు వెళ్లి హారతి నిర్వహించారు.

## చైనాలో కొవిడ్ మాదిరి కొత్త వైరస్ గుర్తింపు !

(మొదటి పేజీ తరువాయి)

గబ్బిలాల్లో కరోనా వైరస్‌లపై విస్తృత పరిశోధనలు చేసి 'బ్యాట్ ఉమెన్ 'గా పేరొందిన ప్రఖ్యాత వైరాలజిస్టు షీ ఝెంగ్‌లీ ఈ పరిశోధన బృందానికి సారథ్యం వహించారు. ఇందులో గాంఘ్జౌ లేబొరేటరీ , గాంఘ్జౌ అకాడమీ ఆఫ్ సైన్సెస్, వుహాన్ విశ్వవిద్యాలయంతోపాటువుహాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి చెందిన శాస్త్రవేత్తలు భాగస్వాములుగా ఉన్నారు. ఈ పరిశోధనకు సంబంధించిన పరిశోధన పత్రం సెల్ జర్నల్‌లో సమీక్షకు ఉంచినట్టు కథనంలో పేర్కొన్నారు. ఈ వైరస్ మెర్బెకోవైరస్‌తోపాటు ప్రాణాంతక మెర్స్‌కోవ్ (మిడిల్ ఈస్ట్ రెస్పిరేటరీ సిండ్రోమ్) ఉప రకానికి చెందినదిగా గుర్తించారు. ఇది హెచ్‌కేయూ5 కరోనా వైరస్ సంతతికి చెందినదిగా పేర్కొన్నారు. ఈ వైరస్‌ను తొలుత హాంకాంగ్ లోని జపనీస్ పిపిస్ట్రెల్ రకం గబ్బిలాల్లో గుర్తించారు. తాజా పరిశోధన ప్రకారం హెచ్‌కెయు 5 కొవి2 నేరుగా లేదా మాధ్యమ జీవుల ద్వారా మనుషులకు వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ వైరస్ సామర్థం కొవిడ్ 19తో పోలిస్తే తక్కువేనని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

## రుణమాఫీపై అందమైన కట్టుకథలు

- గాంధీభవన్ దాకా వచ్చిన వారు మీ ఇంటికీ వస్తారు
- ఆరు గ్యారెంటీలపై ఇంకా నిలదీస్తారు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,21 (పిసిడబ్ల్యూ న్యూస్):** అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలు నిలదీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇప్పటికీ చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదని, రైతుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయని హరీశ్‌రావు తెలిపారు. గాంధీ భవన్ వద్ద ధర్నాకు దిగిన రైతు విషయంలో హరీశ్‌రావు స్పందించారు. అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ.. మిమ్మల్ని నిలదీసేందుకు తుంగతుర్తి నుంచి గాంధీ భవన్ దాకా వచ్చిన రైతు తోట యాదగిరి గారికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. మీరిచ్చిన ఆరు గ్యారెంటీలు ఎన్నికల గారడీనేనని, 420 హామీల అమలు వట్టి బూటకమేనని తెలంగాణ ప్రజలు తక్కువ సమయంలోనే తెలుసుకున్నరు. మిమ్మల్ని నిలదీసేందుకు ఒక్కొక్కరిగా గాంధీ భవన్‌కు చేరకముందే పాపపరిహారం చేసుకోండి. రైతులు, మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు, ఉద్యోగులకు.. అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోండి అని రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సూచించారు. ఈరోజు గాంధీ భవన్ దాకా వచ్చిన వారు, రేపో మాపో మీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ దాక వస్తరు. ప్యాలెస్ పాలన వదిలి ప్రజా పాలన కొనసాగించు. ఏడు పదుల వయస్సులో రుణమాఫీ కోసం బ్యాంకుల చుట్టూ తిరిగిండు, అధికారులను వేడుకున్నడు. అయినా వెనకడుగు వేయకుండా గాంధీ భవన్ దాకా వచ్చి పోరాటం చేస్తున్న రైతు యాదగిరి పట్టుదలకు అభినందనలు. ఇదే స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలు మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయాలని, హామీలు అమలు చేసే దాకా కొట్లాడాలని బీఆర్ఎస్ పక్షాన పిలుపునిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## జర్నలిస్టులకి ఆరోగ్య జీవిత బీమా: భట్టి విక్రమార్క

(మొదటి పేజీ తరువాయి)

అక్రిడేటెడ్ జర్నలిస్టులందరికీ జర్నలిస్టు బీమా కింద జీవిత బీమా అమలు చేయాలని కోరారు. ఏదేని కారణంతో జర్నలిస్టు చనిపోతే వారి కుటుంబాలకు పరిహారం కింద రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలు అందేలా ప్రభుత్వం జర్నలిస్టు బీమా పథకం తీసుకురావాలని కోరారు. సానుకూలంగా స్పదించిన డిప్యూటీ సీఎం జర్నలిస్టుల ఆరోగ్య బీమా, జీవిత బీమా, హెల్త్ కార్డులపై తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనారోగ్యంతో చికిత్స తీసుకుని ఇంటి దగ్గర రెండు మూడు నెలలు విశ్రాంతిలో ఉండే జర్నలిస్టులకూ కుటుంబ పోషణ కోసం ఆర్థిక సహకారం అందించే విషయమై పరిశీలన చేస్తామన్నారు.ఇళ్ల సమస్య కోర్టు పరిధిలో ఉన్నందున ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై ఆలోచన చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌యూజే వర్కింగ్ ప్రెసిడెంట్ గండ్ర నవీన్, ట్రెజరర్ బట్టిపాటి రాజశేఖర్, నాయకులు రామకృష్ణ, చిట్యాల మధుకర్, క్రాంతి, ప్రశాంత్ , కొడవటి నవీన్, సీనియర్ జర్నలిస్టులు యాదగిరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ పేరుతో రూ.50 వేల కోట్ల దోపిడీ: బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడారు. కులగణన విషయంలో కొరివితో కాంగ్రెస్ తలగోక్కుంటుందని ఎద్దేవా చేశారు. బిసిల్లో ముస్లింలను ఎందుకు కలిపారని బండి ప్రశ్నించారు. ముస్లింలను తీసి బిసిలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముస్లింలను తొలగిస్తేనే బిసి రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తుందని స్పష్టం చేశారు.ఎల్ఆర్ఎస్ పేరుతో ప్రభుత్వం కొత్త దుకాణం పెట్టిందని దుయ్యబట్టారు. ఎల్ఆర్ఎస్ పేరుతో రూ.50 వేల కోట్ల దోపిడీకి రేవంత్ ప్రభుత్వం ప్లాన్ చేసిందని ధ్వజమెత్తారు. టీచర్ల కోసం లాఠీ దెబ్బలు తగులుతున్నా తగ్గకుండా ఛాతీ ఎత్తి పోరాడామన్నారు. ఆంక్షలు, అడ్డంకులు సృష్టించినా అడుగేసి గురువుల కోసం గొంతెత్తామన్నారు. చావుకు ఎదురొడ్డి కొట్లాడి చదువులు చెప్పే ఉపాధ్యాయులకు అండగా నిలిచామని, అధికారం లేకుండానే టీచర్ల కోసం నిలబడ్డ తెగువ మాదని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ సారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు. శాసన మండలిలో బిజెపి అభ్యర్థులు మీ గొంతుకై నినదిస్తారని, మీ గోసలపై నిలదీస్తారని, సమస్యలని ప్రస్తావిస్తారని, పరిష్కార మార్గం పటిస్తారని అని అన్నారు.

## తాజ్ బంజారాకు జిహెచ్ఎంసి షాక్

- పన్ను కట్టనందకు హోటల్ సీజ్

**హైదరాబాద్, 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ సిటీలో ఫేమస్ అయిన తాజ్ బంజారా హోటల్ కు జీహెచ్ఎంసీ అధికారుల షాక్ ఇచ్చారు. హైదరాబాద్ బంజారాహిల్స్ తాజ్ బంజారా హోటల్‌ను జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేశారు. గత రెండేళ్లుగా పన్ను చెల్లించకపోవడంతో ఈ మేరకు అధికారులు సీజ్ చేశారు. పన్ను చెల్లించాలని పలు మార్లు నోటీసులు ఇచ్చినా హోటల్ యాజమాన్యం స్పందించలేదు. దీంతో అధికారులు హోటల్‌ను సీజ్ చేశారు. మొత్తం రూ. కోటి 47 లక్షల టాక్స్ పెండింగ్ ఉందని, పన్ను చెల్లించాలని.. జీహెచ్ఎంసీ అధికారులు 5 సార్లు నోటీసులు ఇచ్చిన హోటల్ యాజమాన్యం స్పందించక పోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. గడిచిన రెండు సంవత్సరాలుగా హోటల్ నిర్వాహకులు జీహెచ్ఎంసీకి పన్ను బకాయలు చెల్లించలేదు. దీనిపై పలుమార్లు నోటీసులు ఇచ్చారు. అయినా హోటల్ నిర్వాహకుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. పరిస్థితి గమనించిన జీహెచ్ఎంసీ అధికారులు శుక్రవారం ఉదయం హోటల్‌ను సీజ్ చేశారు. హైదరాబాద్ సిటీలో ఫేమస్ అయిన.. నిత్యం బిజీగా ఉండే తాజ్ బంజారా హోటల్‌కు సెలబ్రెటీలు ఎక్కువగా వస్తుంటారు. క్రికెటర్లు ఎప్పుడు వచ్చినా ఈ హోటల్‌లో బస చేస్తుంటారు. అలాగే దేశంలోని కీలక రాజకీయనేతలు హైదరాబాద్ వచ్చినప్పుడు ఇక్కడే స్టే చేస్తారు. అనుకూలంగా ఉండడం తో ఎక్కువ మంది ఈ హోటల్ వైపు మొగ్గుచూపుతారు. అటాంటి హోటల్ సీజ్ కావడం గమనార్హం.

## పోటీ నుంచి తప్పకున్న బిఆర్ఎస్

- జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవం

**హైదరాబాద్,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. బలం లేకపోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీలో 15 మంది సభ్యులకు గాను 17 నామినేషన్లు దాఖలయ్యాయి. ఎఐఎంఐఎం నుంచి 8 మంది, కాంగ్రెస్ నుంచి ఏడుగురు, బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు తమ నామినేషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు. దీంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. 15 మంది స్టాండింగ్ కమిటీలో ఎంఐఎం నుంచి 8, కాంగ్రెస్ నుంచి 7 సభ్యులు ఉండనున్నారు.గతంలో బీఆర్ఎస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్ వేయగా....అధిష్టానం ఆదేశంతో నామినేషన్లు విత్ డ్రా చేసుకున్నారు. గత పదేళ్లుగా స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అవుతూ వస్తున్నాయి. అలాగే గత పదేళ్లలో తొలిసారి కాంగ్రెస్ కార్పొరేటర్లు స్టాండింగ్ కమిటీలో చోటు దక్కించు కున్నారు. ఓూగా.. జీహెచ్ఎంసీలో మొత్తం 150 మంది కార్పొరేటర్లు ఉంటే అందులో 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులను ప్రతీ ఏడాది ఎన్నుకోవడం జరుగుతుంది. జీహెచ్ఎంసీలో పాలనాపరంగా, కొత్త ప్రాజెక్టులకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలని అనుకున్నా మేయర్, డిప్యూటీ మేయర్ అనంతరం ఈ 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎంతో కీలకం. గడిచిన పదేళ్ల వ్యవధిలో ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరగలేదు. ప్రతీసారి కూడా ఎన్నికలు ఏకగ్రీవంగా జరుగుతూనే ఉంది. ఈ సారి కూడా సంఖ్యాబలం లేకపోవడంతో బీఆర్ఎస్ కార్పొరేటర్లు తప్పుకోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది.

# డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కోసం స్థలం కేటాయించాలని కలెక్టర్‌కు వినతి



**హనుమకొండ, ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** వడ్డేపల్లి ప్రాంతంలోని ప్రభుత్వ భూమిలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కొరకు స్థలం కేటాయించమని కోరుతూ.. హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డికి శుక్రవారం షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ, రాష్ట్ర నాయకులు వినతి పత్రము సమర్పించారు. ఈ విషయంపై అదనపు కలెక్టర్ స్పందిస్తూ తప్పకుండా సిపి, మునిసిపల్ కమిషనర్ కు ప్రొసీడింగ్ పంపిస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ ఉపాధ్యక్షులు చిన్న పెల్లి కొమురయ్య, జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రడపాక పరంజ్యోతి, రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఎర్ర చంద్రమౌళి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు గుర్రపు యాదగిరి, ప్రధాన కార్యదర్శి బట్టు సమోధర్, కార్యదర్శి తాళ్లపల్లి తామస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21(పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా నిర్వహించబడింది. ఈ మహోత్సవంలో బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో ఆలయాలు కీలక పాత్ర పోషిస్తాయని, పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పృథ్వీరాజ్ని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నరేందర్ రెడ్డికే పట్టం కడుదాం: నిరుద్యోగ ఐకాస పిలుపు...



**కరీంనగర్,ఫిబ్రవరి21(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో జరుగుతున్న పట్టభద్రుల ఎన్నికలలో లో భాగంగా అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని పట్టం కడదామని నిరుద్యోగ వైకాస తరపున శ్రీధర్ రెడ్డి జోగినాథ్ యాదవ్,బాలసాయి హరిప్రసాద్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వికాస నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎలక్షన్లో పారిశ్రామికవేత్తలకు సమాజ సేవకులకు జరుగుతున్న ఎలక్షన్లు గా అభివర్ణించారు ప్రస్తుతం పోటీలో ఉన్న మూడు పార్టీల అభ్యర్థులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి మరియు ప్రసన్న హరికృష్ణ పోటీలో ఉన్న విషయం తెలిసిందే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి నిరుద్యోగుల కృషి వెలకట్టలేనిది కావున పార్టీ నిరుద్యోగులకు అండగా ఉండటంతో నిరుద్యోగులంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారు కావున కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి నిరుద్యోగ సంఘాలన్నీ మద్దతునిస్తున్న విషయం తెలిసిందే. **ప్రసన్న హరికృష్ణను ముక్తకంఠంతో ఓడిద్దాం..** ప్రసన్న హరికృష్ణ అనే వ్యక్తి కేవలం అశోక్ నగర్ కేంద్రంగా విద్యార్థులకు అధిక ధరలకు బుక్స్ పంపిణీ చేయడం తప్ప విద్యార్థులకు చేసిందేమీ లేదని కేవలం సోషల్ మీడియాలో మాత్రమే దుష్ప్రచారం చేసే వ్యక్తిగా గుర్తింపు పొందారు ఆయన సమాజానికి విద్యార్థులకు చేసిన సేవా కార్యక్రమాలు ఏమిటో చూపాలని వికాస నాయకులు హెచ్చరించారు గత ప్రభుత్వంలో విద్యార్థులు సమస్యల పరిష్కారానికై రోడ్ ఎక్కిన దాఖలాలు ఎన్నో ఉన్నప్పటికీ ఏ ఒక్కరోజు విద్యార్థుల పక్షాన నిలబడలేదు జాబ్ క్యాలెండర్ విషయంలో నిరుద్యోగుల డిమాండ్ల పైన మద్దతు ఎక్కడా తెలుపలేదు అలాంటి వ్యక్తిని ఈరోజు అభ్యర్థిగా ఎలా గెలిపిద్దామని పట్టభద్రులు ఆలోచించాలని తెలిపారు. **విద్యా సేవకుడిగా అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మద్దతిద్దాం..** కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి రాష్ట్రవ్యాప్తంగా మద్దతు పెరుగుతూ ఉంది ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుద్యోగుల పక్షాన ఎన్నో నోటిఫికేషన్లు ఇచ్చారని విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ నిరుద్యోగుల తో స్నేహపూరిత వాతావరణాన్ని కొనసాగిస్తుంది నిరుద్యోగుల నమ్మకాన్ని నిలబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ అభ్యర్థికి అండగా నిలుస్తామని భారీ మెజారిటీతో విద్యా సేవకుడిగా పేరుందిన నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించడంలో నిరుద్యోగులమంతా ఒక్కటైయ్యమని తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ సంఘాలు నరేందర్ రెడ్డి వైపు నిలవడం సంతోషదాయకమని పేర్కొన్నారు **పారిశ్రామికవేత్త అంజిరెడ్డి అవసరమా...** పారిశ్రామికవేత్తగా పేరుందిన బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి విద్యార్థుల సమస్యలపై ఏ విధమైన పోరాటం చేయని అభ్యర్థికి పట్టభద్రులైన విద్యార్థులకి ఏమి సంబందమని ఒకవేళ అంజిరెడ్డి గెలిస్తే తన వ్యాపార సామ్రాజ్యాన్ని పెంచుకోవడానికి మాత్రమే తన పదవిని ఉపయోగిస్తారని విద్యార్థులకు మాత్రం ఎలాంటి సహాయ సహకారాలు ఉండవని స్పష్టంగా తెలుస్తుంది కావున ఇలాంటి పారిశ్రామికవేత్తలకి ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చిన అధిష్టానానికి పట్టభద్రులందరూ తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.

# గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



**జగిత్యాల,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** మేడిపల్లి భీమారం పరిసర ప్రాంతాల్లో శుక్రవారం బాణాల రాజు అనే వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నా పక్కా సమాచారంతో. మెడి పల్లి ఎస్ఐ శ్యామ్ రాజ్ తన సిబ్బంది తో వెళ్లి మేడిపల్లి ఎస్సారెస్పీ కెనాల్ వద్ద రాజును అదుపులోకి తీసుకున్నారు. మోహన్ రావు పేట గ్రామానికి చెందిన బాణాల రాజు అతని వద్ద నుండి 190 గ్రాముల గంజాయి విలువ సుమారు 9500 సీజ్ చేసి. అట్టి వ్యక్తిని రిమాండ్ కు తరలించి నట్టు కోరుట్ల సీఐ సురేష్ బాబు తెలిపారు.

# ఉపాధ్యాయ,అధ్యాపక సంఘాల బలపరిచిన పింగలి శ్రీపాల్ రెడ్డిని గెలిపించండి

- ఆరు హామీల అమలుకై కృషి చేస్తాం
- మండల ఎమ్మెల్సీ కో ఆర్డినేటర్ రామారావు



**బయ్యారం, ఫిబ్రవరి 21(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గ ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు బలపరిచిన పీఆర్టీయు ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి ని గెలిపిస్తే ఆరు హామీలు అమలుకై కృషి చేస్తామని మండల కోఆర్డినేటర్ రామారావు తెలిపారు. ప్రధానంగా సీపీఎస్ రద్దు చేయించుట,2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57/457/5 ప్రకారం పాత పెన్షన్ అమలు పరుచుట, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, కాంట్రాక్టు టీచర్లకు గరిష్ఠ పరిమితి లేకుండా కార్పొరేట్ హాస్పిటళ్లలో ఈఎచ్ఎస్ వర్తింప చేయిస్తాం.కాంట్రాక్టు ఉద్యోగులందరికీ పే స్కేల్, రెగ్యులరైజేషన్ కేజీబీవీతో పాటు ఆశ్రమ పాఠశాలలు, ట్రైబల్ పాఠశాలల్లో పని చేస్తున్న ఎస్ఎస్ఏ కాంట్రాక్టు ఉద్యోగులందరికీ పే స్కేల్, రెగ్యులరైజెషన్ కు కృషి చేస్తాం.క్వార్టర్లీ ప్రమోషన్స్, సర్వీస్ రూల్స్ అమలుపరిచి పదోన్నతులకు అర్హత, కొరకు 67 జీ.ఓ. పునరుద్ధరణ చేయించి ప్యానల్ సీనియారిటీ లిస్టుతో ఉపాధ్యాయులకు క్వార్టర్లీ ప్రమోషన్స్ ఇప్పిస్తామనీ, సర్వీస్ రూల్స్ అమలుపరిచి జెల్, ఎమ్ఈఓ, డైట్ లెక్చరర్స్ పదోన్నతులకు కల్పిస్తాము.మంచి ఫిట్మెంట్ తో పిఆర్సి సాధిస్తామని, మోడల్, గురుకుల, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు ఇప్పిస్తామని అలాగే అన్ని రకాల గురుకుల, ప్రభుత్వ పాఠశాలల సమయ సారిణి మార్పు చేయించుట కృషి చేస్తా మని బయ్యారం మండల ఎమ్మెల్సీ ఎలక్షన్ కో ఆర్డినేటర్ గుగులోత్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.

# వర్గీకరణకు అడ్డుపడేది మంద కృష్ణమాదిగే

- మాదిగలకొచ్చే ప్రయోజనాలకు అడ్డుపడితే జాతి క్షమించదు
- జాతినీ, అంబేద్కర్ వాదాన్ని మనువాదులకు తాకట్టుపెట్టే కుట్ర
- వర్గీకరణ చేసి చరిత్రలో నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు
- తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి




**ఖమ్మం, ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగజాతి గత 30 ఏళ్లుగా నిరంతర పోరాటాలతో ఉద్యమం చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే వర్గీకరణ పైన మాదిగలో తీవ్రమైనటువంటి అసహనం, అనుమానం వ్యక్తమవుతుంది. మాదిగలు చాలా నైరాశ్యంలో ఉన్నారు. దీనికి కారణం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగే. ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి ప్రారంభం ఆయనే, నేడు అడ్డుపడేది ఆయనే అని తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి అన్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో విడమర్తి రవి మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ పై ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణను అమలు చేసి తీరుతామని ప్రకటించారన్నారు. వర్గీకరణ పై శాస్త్రీయబద్ధంగా జస్టిస్ షమీం అక్తర్ కమిషన్ వేసి ఫిబ్రవరి 4న ఆమోదం చేశారు. దానిని చట్టం చేయాలి చట్టం చేస్తే వర్గీకరణ ఉద్యమం పరిసమాప్తమవుతుంది. అయితే తనకు ఇక పని ఉండదని, తన పని ముగిసిపోతుందని, తన కార్యకర్తలకు పనికి ఆహార పథకం ఉండదని ఆ బాధలో కృష్ణ మాదిగ తిరుగుతున్నాడన్నారు. పాము తన పిల్లలను తానే తిన్నట్టు ప్రారంభించిన ఉద్యమానికి తానే అడ్డుపడుతూ వర్గీకరణ ఉద్యమానికి నేడు విలన్ గా కృష్ణ మాదిగ నిలిచాడు. జీవితాంతం వర్గీకరణ ఉద్యమం సాగాలని జాతిని, అంబేద్కర్ వాదాన్ని అగ్రకులాలకు, మనువాదకు తాకట్టుపెట్టే కుట్ర చేస్తున్నాడని విమర్శించారు. ఎమ్మార్పీఎస్ వర్గీకరణ ఏడు శాతం అయితే మాదిగలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చింది తొమ్మిది శాతం ఇచ్చాడన్నారు. కృష్ణ మాదిగ ముఖ్యమంత్రిని కలిసేటప్పుడు మాదిగ మేధావులు కళాకారులను ఎందుకు తీసుకు పోలేదని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బులు తీసుకుని ఓట్లు వేయమని చెప్పిన నీవు బిజెపి మాదిగలకు ఏం చేసిందో చెప్పాలని నిలదీశారు. పార్లమెంట్లో చట్టం ఎందుకు చేయలేదో చెప్పాలని విమర్శించారు. నేడు మాలలతో కలిసి కూడా వర్గీకరణను ఆపే కుట్ర మందకృష్ణ మాదిగ చేస్తున్నాడని దుయ్యబట్టారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని కృష్ణ మాదిగ కుట్ర పూరిత ఉద్యమాన్ని నమ్మొద్దని హితవు పలికారు. వచ్చే అసెంబ్లీలో వర్గీకరణను చట్టం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. **మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టే గురుమూర్తి :** వర్గీకరణ ఉద్యమం ముగిసింది. మాదిగ జాతిని రాజ్యాధికారం వైపు నడిపించేందుకు మందకృష్ణ మాదిగ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీస్ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశామని ఇకనైనా మాదిగ జాతి మేలు కోసం ఇతర సంఘాలను కలుపుకొని రాజ్యాధికారం వైపు ఉద్యమాన్ని నడిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, బహుజన నాయకులు నకరికంటి సంజీవరావు, కొరకొప్పు రామారావు, రాయల రాంబాబు, మోదుగు జోగారావు, వీరస్వామి, విజయ్, మురళి, భుజంగరావు, నాగరాజు, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణ చేస్తున్న ట్రాక్టర్ సీజ్ చేసిన ఎస్ఐ నగేష్



**మహబూబాబాద్/సిరోలు క్రైమ్, ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని చిలుకోయ్యల పాడు ఆకేరు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను ఎస్ఐ నగేష్ ఆధ్వర్యంలో పట్టుకొని సీజ్ చేశారు. ట్రాక్టర్ ఓనర్ మాన్య మరియు డ్రైవర్ శ్రీకాంత్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు. అనుమతి లేకుండా మండల పరిధిలో ఉన్న వాగు వంక చెరువుకుంటలలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తే మూల్యం చెల్లించాల్సిందేనని హెచ్చరించారు. ఈ సందర్భంగా సిబ్బందిని అభినందించారు.



# ఏకలవ్య పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**బయ్యారం,ఫిబ్రవరి 21(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని నామాలపాడు లో ఉన్న ఏకలవ్య (ఈఏంఆర్ఎస్) పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలోని తరగతి గదులను, డైనింగ్ హాల్ను, కిచెన్ రూమ్,స్టడీ రూమ్, పరిసరాలను పరిశీలించారు,పిల్లలకు నాణ్యమైన భోజనాలు అందించాలని, షెడ్యూలు ప్రకారము వైద్య పరీక్షలు నిర్వహించాలని, మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించాలని అన్నారు.వసతి గృహంలో అందుతున్న సేవలపై విద్యార్థిని, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు.ఉపాధ్యాయులు,విద్యార్థుల యొక్క హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలు ఎంపీడీవో విజయలక్ష్మి మరియు ఇతర సిబ్బంది ఉన్నారు.

# పాకాల బ్రిడ్జి వద్ద ధాన్యం ట్రాక్టర్ ఫల్టీ

- డ్రైవర్‌కి తీవ్ర గాయాలు - పరిస్థితి విషమం





**బయ్యారం, ఫిబ్రవరి 21(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని ఇల్లందు-మహబూబాబాద్ ప్రధాన రహదారిపై ,పాఖాలేరు బ్రిడ్జి సమీపంలో శుక్రవారం బయ్యారం నుండి మహబూబాబాద్ మొక్కజొన్న ధాన్యంతో వెళుతున్న ట్రాక్టర్ ఇంజన్ టైరు అకస్మాత్తుగా పేలడంతో ప్రమాద వశాత్తు ట్రాక్టర్ ఫల్టీ కొట్టినట్లు స్థానికులు తెలిపారు.ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్ నవీన్ కు తీవ్ర గాయాలతో పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. స్తానికుల సమాచారం తో 108 వాహనంలో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు అబులెన్స్ డ్రైవర్ రాంబాబు, ఈ ఎమ్ టి నరేష్ తెలిపారు.బయ్యారం మండలం అల్లిగూడెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ ప్రమాదానికి గురైనట్లు తెలిసింది.

# గులాబీ పుష్పలతో ప్రయాణికులకు శుభాకాంక్షలు తెలిపిన డిపో మేనేజర్




**నర్సంపేట, ఫిబ్రవరి 21(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట డిపో మరియు బస్టాండ్ ఆవరణలో కర్టసి డే ( మర్యాదపూర్వకమైన )రోజు సందర్బంగా ప్రయానికులకు గులాబీ పుష్పాలు అందించి శుభాకాంక్షలు తెలిపిన నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ అనంతరం డిపో యందు గేట్ మీటింగ్ కార్యక్రమంలో ఉద్యోగులకు పలు సూచనలు చేసారు. ముఖ్యంగా బస్సులో ప్రయాణికుల పట్ల మర్యాదగా ఉంటూ చిరునవ్వు తో పలకరించే విదంగా డ్యూటీ చేయాలనీ కోరారు. బస్సులో ప్రయాణికులకు డిపో సిబ్బంది తేజశ్విని, ఉమాదేవి, రాంబాబు, నరేందర్ తో కలిసి గులాబీ పుష్పాలు అందించారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి మరియు డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## విగ్రహ ప్రతిష్టాపన పూజలో పాల్గొన్న మాజీ జడ్పీటిసి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21(పిసిడబ్ల్యు న్యూస్):** పటాన్ చెరువు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న పటాన్ చేరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్,పటాన్ చేరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, అమీన్పూర్ బి ఆర్ ఎస్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంగా లారీని నడిపి ఒకరి మరణానికి కారణమైన నిందితుడికి 18 నెలల జైలు శిక్ష, 5500 రూపాయల జరిమాన



**జగిత్యాల,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యు న్యూస్):** ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయపట్నం గ్రామానికి చెందిన గటికె కృష్ణమూర్తి అనే వ్యక్తి తేదీ 02-05-2018 రోజున పని నిమిత్తం రాయపట్నం నుండి ధర్మపురికి వెళ్లి తిరుగు ప్రయాణంలో రాత్రి 8 గంటలకు ద్విచక్ర వాహనం పై వస్తున్న క్రమంలో రామయ్య పల్లె బస్ స్టేజ్ వద్ద వెనుక నుండి AP 16 AY 0689 గల లారీ అతివేగంగా వచ్చి వెనుక నుండి కృష్ణమూర్తి ద్విచక్ర వాహన ఢీకొట్టగా కృష్ణమూర్తి తీవ్ర గాయాలయి అయి అక్కడికక్కడే మరణించడం జరిగింది. ఈ యొక్క ప్రమాదం సంభవించినదని తెలిసినా కూడా లారీ డ్రైవర్ జగిరి మల్లేశ్,26 సంవత్సరాలు అనే వ్యక్తి అక్కడ ఆగకుండా వెళ్ళగా దీన్ని గమనించిన స్థానికులు లారీని వెంబడించి రాయపట్నం దగ్గర అపి పోలీసులకు సమాచారం అందించడం జరిగింది. ఇట్టి విషయం గురించి గటికె కృష్ణమూర్తి బార్య అనురాధ ధర్మపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా నిందితుడి పై కేసు నమోదు చేసి విచారణ జరిపి ఛార్జ్ షీటు దాఖలు చేశారు. సాక్షులను విచారించిన జడ్జి శ్యామ్ ప్రసాద్, జె ఎం ఎఫ్ ఎస్ ధర్మపురి నిందితుడైన మల్లేష్ కు 18 నెలల జైలు శిక్ష, 5500/- రూ.ల జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు. పై కేస్‌లో నిందితునికి శిక్ష పడటం లో కృషి చేసిన అడిషనల్ పీపీ రాజేష్, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, కోర్ట్ కానిస్టేబుల్ రాముసు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## ధన్వంతరి ఆలయంలో ఘనంగా కుంకుమార్చనలు

**జగిత్యాల,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యు న్యూస్):** శుక్రవారం రోజు శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం నందు వెలసి యున్న మాతా ధన లక్ష్మీదేవి సేవలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి అధ్వర్యంలో ఈ రోజు కుంకుమార్చన మరియు లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. ఈ విధంగా ప్రతి శుక్రవారం రోజు సూర్య ధన్వంతరి దేవాలయములో కుంకుమ పూజలు జరుగు చుండును. దీనికి ఎలాంటి రుసుము లేదు, కావలసిన పూజ సామాగ్రి దేవస్థానం వారు సమకూర్చ గలరనీ మరియు రవాణా సౌకర్యం కలదనీ అధిక సంఖ్యలో భక్తులు మహిళా మణులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయ గలరనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమము లో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ %c% చైర్మన్. డాక్టర్. వడ్లగట్ట రాజన్న అద్యక్షులు. పాల్తెపు శంకర్ ప్రధాన కార్యదర్శి. వడ్లగట్ట శంకర్, ఆలయ పర్యవేక్షకులు. గట్టు రాజేందర్. ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, ఆలయ అర్చకులు చిలుకముక్కు నాగరాజు మరియు మహిళా సమితి సభ్యులు వడ్లగట్ట స్వాతి, వొడ్నాల లత, భారతాల గీత, లక్ష్మి, అర్చన, సుజాత, సంధ్యారాణి , అన్నపూర్ణ,జయశ్రీ గట్టు భారతి, రమాదేవి, పుష్పలత, రజిత అరుణ సాహిత్య అనిత పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం



**ఇల్లంటకుంట,ఫిబ్రవరి21(పీసీడబ్ల్యు న్యూస్):** ఇల్లంతకుంట మండలంలో కందికట్కూర్ గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బిగుళ్ల విజయ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా అభ్యర్థించడం జరిగింది. వీటితోపాటు మండలంలోని పట్టబద్రులను ప్రత్యక్షంగా కలుసుకుని నరేందర్ రెడ్డి ని గెలిపించుటకు అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి యాస తిరుపతి మాట్లాడుతూ పట్టభద్రుల నుండి సానుకూల స్పందన లభించినట్టుగా తెలిపారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సమాజాభివృద్ధికి బాసటగా నిలబడటం కోసం నిరుద్యోగులకు ఉద్యోగ భరోసా కల్పించడానికి అన్ని వర్గాల నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించడమే ప్రధాన ఎజెండగా రాజకీయాలకు రావడం జరిగింది అన్నారు.నిస్వార్థంగా నిబద్ధతతో ఒక పటిష్టమైన ప్రణాళికతో ఉన్నతమైన నాణ్యమైన విద్య అందిస్తూ ఎంతో మందిని తన విద్యా సంస్థల్లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు.రాజకీయాల్లో నూతన ఒరవడి సృష్టించడానికి అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ఉద్యోగ అవకాశాల కేంద్రంగా తీర్చిదిద్దడం కోసం నడుం బిగించారు. ప్రతి సంవత్సరము జాబు క్యాలెండర్ అమలు చేయుటకు కృషి చేస్తా అని చెప్పడం జరిగింది గ్రంథాలయాల పునరుద్ధరణ కోసం అలాగే విశ్వవిద్యాలయాలను అభివృద్ధి చేయడము కోసం ముందుకు రావడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్యం అమర్ గౌడ్. మాజీ ఎంపీటీసీ. దొమ్మాటి కిషోర్ గౌడ్. మాజీ ఉపసర్పంచ్ ఉమా రెడ్డి శ్రీనివాస్. బిగుళ్ల తిరుపతి. నక్క మహేష్. తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

- **కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి**





**గంగాధర, ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోఎమ్మెల్యే మేడిపల్లి సత్యంగంగాధర మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతుగా ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంరానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.గత 30 ఏళ్లుగా విద్యరంగంలో సేవలు చేస్తున్న నరేందర్ రెడ్డి కి పట్టభద్రులు, నిరుద్యోగుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉందన్నారు.ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టపద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత శ్రీనివాస్ రెడ్డి , కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, మంత్రి మహేందర్, పడితపల్లి కిషన్,కొల ప్రభాకర్, చందు,చిప్ప చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## కుంభమేళ భక్తుల సేవలో 16వేల మంది రాష్ట్రీయ సంఘ్ సేవకులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21(పిసిడబ్ల్యు న్యూస్):** ప్రయాగరాజ్ కుంభమేళాకు కోట్లాదిగా భక్తులు తరలివస్తున్న దృష్ట్యా అక్కడ వాహనాల రాకపోకలు సజావుగా జరగడం కోసం, భక్తులకు నిత్యావసర సేవలు సమకూర్చుడానికని 16,000 మంది స్వయంసేవకులను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ - ఆర్ఎస్ఎస్ రంగంలోకి దించింది. ఈ స్వయం సేవకులు పోలీసులతో సమన్వయం చేసుకొని కీలకమైన ప్రాంతాల్లో వాహనాలను, పాదచారులను నియంత్రించడానికి తోడు భక్తులకు సాయపడు తున్నారు. దీనికి సంబంధించిన సన్నాహకాలు కొద్ది వారాల క్రితమే మొదలయ్యాయి. ఇందులో భాగంగా స్వయంసేవకులు వాహనాల రాకపోకల నియంత్రణకు సంబంధించి ప్రత్యేక శిక్షణ పొందారు. ఇదే కాకుండా పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణ, ఇతర నిత్యవసర సేవలు అందించడంలో ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు నిమగ్నమై ఉన్నారు.**యాత్రీకులకు బస ఏర్పాట్లు..** కుంభమేళా అధికార యంత్రాంగం ఆర్ఎస్ఎస్, అలహాబాద్ విశ్వవిద్యాలయం సమన్వయంతో ప్రయాగరాజ్‌లో చిక్కుకుపోయిన యాత్రీకులు బస చేయడానికని విశ్వవిద్యాలయం ప్రాంగణంలో తాత్కాలిక శిబిరాలను ఏర్పాటు చేసింది. బస కావాల్సిన యాత్రీకులు విశ్వవిద్యాలయం ఒకటవ నంబరు గేట్ వద్దకు చేరుకొని, అక్కడే ఉన్న స్వయంసేవకుల సాయం తీసుకోవచ్చు.**ఆహార పొట్లాల పంపిణీ...** స్వయంసేవకులు పలు చోట్ల ఆహార పంపిణీ కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. ఓ వైపు సెక్టార్ 9లో కైలాష్ ద్వార్, సెక్టార్ 7లో సూర్య ద్వార్ వద్ద వాహనాల రాకపోకలను నియంత్రిస్తూనే మరోవైపు బేలా కచ్చర్, ఫఫమువా, శ్యామా ప్రసాద్ ముఖర్జీ నగర్‌లో యాత్రీకులకు ఆహార పంపిణీ చేస్తున్నారు. దారాగంజ్‌లోని రజ్జూ భయ్యా నగర్, సుబేదార్ గంజ్‌లో అవసరమైనవారికి ఆహార పొట్లాలు, టీ, బిస్కెట్లు అందిస్తున్నారు. ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు కేవలం ప్రయాగరాజ్‌లో మాత్రమే కాకుండా సమీప జిల్లాలైన ప్రతాప్‌గఢ్, సుల్తాన్‌పూర్, వారణాసి, మీర్జాపూర్‌లో యాత్రీకులకు సహాయ సహకారాలను అందిస్తున్నారు. ఇలా అధికార యంత్రాంగం, పోలీసులు, ఆర్ఎస్ఎస్ స్వయంసేవకుల సమష్టి కార్యాచరణతో కుంభమేళాకు వస్తున్న కోట్లాది భక్తులు ఓ భద్రమైన యాత్రానుభవాన్ని మూటగట్టుకొని స్వస్థలాలకు క్షేమంగా తిరుగుముఖం పడతారనడంలో ఎలాంటి సందేహం లేదు.

## కాళ్లు మొక్కుతా భూ పరిహారం ఇప్పించండి అంటూ తహసీల్దార్ కాళ్లపై పడి ప్రాధేయపడ్డ రైతు



**కరీంనగర్ జిల్లా,ఫిబ్రవరి21(పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ - శంకరపట్నం మండలం తాడికల్ శివారులో పూర్తిస్థాయి భూ పరిహారం అందలేదంటూ NH-563 నిర్మాణ పనులకు అడ్డుపడి ఆందోళనకు దిగిన రైతు ఇప్పలపల్లి గ్రామ రైతు వెంగళ శ్రీనివాస్‌కు చెందిన సర్వే నంబర్ 166లో రహదారి నిర్మాణం కింద 23 గుంటల భూమి కోల్పోయాడు. పరిహారం కింద గుంటకు రూ.36 వేల చొప్పున రైతు బ్యాంకు ఖాతాలో జమ చేశారు.. అయితే అదే సర్వే నంబర్లోని ఆరుగురు రైతులకు గుంటకు రూ.56 వేలతో పరిహారం అందించారుదీంతో న్యాయం చేయాలని పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికీ చెల్లించకపోవడంతో పలుమార్లు రోడ్డు పనులను రైతు అడ్డుకున్నాడుగురువారం సైతం నిర్మాణ పనులు అడ్డుకొని ఆందోళనకు దిగడంతో తహసీల్దార్ భాస్కర్ స్థానిక పోలీసుల సాయంతో అక్కడికి చేరుకున్నాడు. దీంతో తహసీల్దార్ కాళ్లపై పడి మిగతా పరిహారం ఇప్పించాలని వేడుకున్నాడువెంటనే పోలీసు సిబ్బంది శ్రీనివాస్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కారంకై బిజెపిని బలపరచండి

- **బిజెపి టీచర్ ఎమ్మెల్సీ మండల కోఆర్డినేటర్ తూముల మోహన్ రావు**





**కరీంనగర్ జిల్లా,ఫిబ్రవరి21(పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపు కోసం జమ్మికుంట మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న టీచర్ మరియు గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ కోసం మండల కోఆర్డినేటర్ తూముల మోహన్ రావు సహ కోఆర్డినేటర్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ప్రతి గ్రాడ్యుయేషన్ కస్తూ , విద్యారంగ సమస్యలు బాగుపడాలంటే,గ్రాడ్యుకేషన్ పూర్తిచేసిన విద్యార్థులకు ఉపాధి జరగాలంటే బిజెపి అభ్యర్థులైనటువంటి మల్కా కొమురయ్యకి, చిన్ని మై అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఓట్లను కలిశారు. ఈ కార్యక్రమంలో తూముల మోహన్ రావు, ఆకుల రాజేందర్, కేతిపల్లి మాధవరెడ్డి,బుర్ర శివయ్య, అయితే లక్ష్మీకాంతం,దాసరి రవీందర్, కొక్కుల కేదారేశ్వర్, కొండ్ల నగేష్,ఎనుముల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే పట్టభద్రులకు న్యాయం విలేకరుల సమావేశంలో కార్తీక్




**గంగాధర, ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని నిరుద్యోగులను పట్టభద్రులను మోసం చేస్తున్న బిజెపి పార్టీ బిజెపికి అభ్యర్థికి ఓటు వేస్తే బూడిదలో పోసిన పన్నీరే.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికి పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉంది. ఊట్కూరి నరేందర్ రెడ్డి విజయం సాధించే వరకు యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ ఎన్నికల చొప్పదండి నియోజకవర్గ ఇన్చార్జ్ అలవాల కార్తీక్ గంగాధర మండలం మధురానగర్ లోని ప్రజా కార్యాలయంలో విలేకరుల సమావేశం కార్తీక్ కాంగ్రెస్ పార్టీతోనే పరిష్కారం అవుతాయి.నిరుద్యోగులను పట్టభద్రులను మోసం చేస్తున్న బిజెపి పార్టీకి ఓటు వేస్తే బూడిదలో పోసిన మీరే అవుతుంది.గత 15 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ పట్టపద్లను ఏ విధంగా మోసం చేస్తుందో ప్రజలందరికీ తెలుసు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చి కష్టాలను ఎదుర్కొని, విద్యాసంస్థలను స్థాపించి వేలాదిమంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందించిన వ్యక్తి వూట్కూరు నరేందర్ రెడ్డి.వూట్కూరి నరేందర్ రెడ్డి కి పట్టభద్రుడు నిరుద్యోగుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉంది.పట్టభద్రుడు ఊట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి.నరేందర్ రెడ్డి గెలుపు కోసం యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి.ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను కలుసుకొని నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్, చొప్పదండి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వొడ్నాల యగ్నేష్,, గోల్కొండ రాజు, ఆముదాల రోహిత్ రెడ్డి, అనుపురం పరశురాం, నేరల్ల సతీష్ రెడ్డి, నల్లల అఖిల్, రోండ్ల అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తనకంటే 20 ఏళ్ల తక్కువ వయస్సున్న మహిళతో అక్రమ సంబంధం..

- **జాయింట్ కమిషనర్ జాయింట్లు ఊడగొట్టిన బంధువులు**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21(పిసిడబ్ల్యు న్యూస్):** జీహెచ్ ఎంసీ జాయింట్ కమిషనర్ జానకిరామ్ ను చితక్కొట్టారు. కట్టుకున్న భార్యతో పాటు ఆమె కుటుంబ సభ్యులంతా కలిసి చావబాదారు. తన వయస్సు కంటే 20 ఏళ్లు తక్కువ వయస్సున్న యువతితో రహస్యంగా ఉన్న సమయంలో జానకిరామ్ భార్య రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. జానకిరామ్ ను పట్టుకుని రౌండప్ చేశారు. కుక్కను కొట్టినట్లు కొట్టారు. గత కొద్ది రోజులుగా హైదరాబాద్ వారాసిగూడలో.. అక్రమ సంబంధం పెట్టుకున్న అమ్మాయితో జానకిరామ్ ఉంటున్నారు. ఈ క్రమంలో తన భర్త కొన్ని రోజులుగా ఇంటికి రాకపోవడంతో.. ఎక్కడికి వెళ్తున్నారంటూ నిఘా పెట్టింది. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. అయితే జానకిరామ్ ఎక్కడ పనిచేసినా.. అక్కడ ఆఫీసులో ఉన్న అమ్మాయిలతో అక్రమ సంబంధాలు పెట్టుకుంటాడని భార్య కళ్యాణి ఆరోపిస్తోంది. ఇటు ఘటన స్థలానికి చేరుకొన్న వారాసిగూడ పోలీసులు జానకిరామ్ తో సహా యువతిని అదుపులోకి తీసుకున్నారు.

## ఎన్నికల ప్రధాన అధికారిని కలిసిన దళిత ఎమ్మెల్సీ అభ్యర్థి దేవతి శ్రీనివాస్

**- దళిత ఎంఎల్‌సి అభ్యర్థి అయిన నాపై ఉద్దేశపూర్వకంగా దాడి చేసిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వారి అనుచరులపై ఎలక్షన్ కమిషన్ ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ పట్టుభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి దేవతి శ్రీనివాస్ ఫిబ్రవరి 21,2025 రోజు నాడు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఆఫ్ తెలంగాణ, ప్రభుత్వ అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఐఏఎస్ ని, డిప్యూటీ ఎన్నికల ప్రధాన అధికారి ఎం. సత్యవాణిని, కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వంగా కలిసి కరీంనగర్ లో దళిత స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి అయినా దేవతీ శ్రీనివాస్ అను నాపై ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, వారి అనుచరులు దాడి చేసిన విషయమై వివరిస్తూ వారి పైన చట్టపైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది.అలాగే నిజామాబాద్ స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అంకిత్ తన ఛాంబర్ లో నన్ను కుల వివక్షకు గురి చేసినందుకు తన పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి దేవతి శ్రీనివాస్,ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తీగల అశోక్ కుమార్ పాల్గొనడం జరిగింది.

## రాచాలను కలిసిన ధూపదీప నైవేద్య అర్చక సంఘం నాయకులు

**- తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని వినతి**

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21(పీసీడబ్ల్యూ న్యూస్):** వనపర్తి జిల్లా:తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కు ధూపదీప నైవేద్య అర్చక సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో రాచాలను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం 2020 సంవత్సరంలో నియమించినటువంటి త్రిమెన్ కమిటీ ఇప్పటి వరకు ఇంకా కొనసాగుతూనే ఉందని, అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందని అవేదన వ్యక్తం చేశారు.కావున తమ సమస్యలపై దృష్టి సారించి ఉమ్మడి జిల్లా వారిగా కాకుండా కొత్తగా ఏర్పడిన జిల్లాల వారిగా త్రీమెన్ కమిటీ నియమించే విధంగా కృషి చేయాలని రాచాలను కోరారు.దీనిపై స్పందించిన రాచాల యుగంధర్ గౌడ్ దూప దీప నైవేద్య అర్చకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ధూప దీప నైవేద్య అర్చక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు పీవీ లక్ష్మీకాంతాచార్యులు, ప్రధాన కార్యదర్శి ఎం రవీందర్రావు, ఎం బాల లింగయ్య, ఉమ్మడి కార్యదర్శి జోషి శ్రీధర్, జూరాల రవి,వెంకోబా, గాంఢ్ల రవి, మహేష్, చక్రవర్తి, చంద్రశేఖర్ జ్ఞానేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.



# వరద సాయంలో అర్హుల కంటే అనర్హులే ఎక్కువ

**• వాస్తవ రైతులకు అందని వరద సాయం • బీడు భూములకు, సాగులో ఉండి దున్నని భూములకు వరద సహాయం • వరద సహాయంలో అక్రమాలు జరిగినట్లు రైతుల ఆరోపణలు • సర్వే రిపోర్ట్ వెల్లడి చేస్తేనే స్పష్టత వచ్చే అవకాశం**

**బయ్యారం,ఫిబ్రవరి 21(పిసిడబ్ల్యూ న్యూస్):** వరదలు వచ్చి దాదాపు 8 నెలలు గడుస్తున్న పంటలు కోల్పోయి, భూములు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం నుంచి అర్హులైన రైతులకు ఎలాంటి పరిహారమూ అందలేదు. పైగా సర్వేల పేరుతో అధికారులు కాలయాపన చేశారు. ఇంత వరకు బాధిత రైతులకు ఎలాంటి న్యాయం జరగక పోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. ఎకరానికి రూ.10 వేల చొప్పున రైతులకు వరద సాయం అందిస్తామని ఒకసారి, పంట భూముల్లో ఇసుక మేటలు వేసిన రైతులకు మరింత సాయం అందిస్తామని చెప్పారు. పరిహారం కోసం పైసా విదల్చలేదంటూ రైతులు విమర్శలు గుప్పిస్తున్నారు.వరదల వల్ల ఏర్పడిన ఇసుక మేటలు తొలగించడం రైతుల వల్ల కావడం లేదు. ఖర్చులు భరించలేక, పరిహారం ఇంకా అందక భారాన్ని మోస్తున్న రైతులు మేటలతో ఉన్న భూములను చూసి పుట్టెడు దుఃఖంలో మునిగి పోతున్నారు. మండలంలో వేల మంది రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆయా రైతులకు సంబంధించి వేల ఎకరాల్లో పంటలు పూర్తిగా తుడిచిపెట్టుకు పోయాయని వ్యవసాయ శాఖ అధికారులు తేల్చారు.నివేదికను ప్రభుత్వానికి పంపించారు. బీడు భూములకు, సాగుకు యోగ్యమై దున్నని భూములకు, నష్టం వాటిల్లని పంటలకు సైతం వరద సాయం అందినట్టు రైతుల ఆరోపణ. పెద్ద ఎత్తున అనర్హులకు వరద సహాయ ఇచ్చారని, నిజమైన బాధితులకు మొండిచేయి చూపెట్టారని రైతుల ఆరోపణ.ఈ విషయాలపై స్పష్టత రావాలంటే అర్హుల జాబితా వెల్లడైతేనే అందులో పేర్లు లేని రైతుల సంఖ్యపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అయితే,దీని పై అగ్రికల్చర్ ఏఓ రాంజీ ని వివరణ కోరగా తహసీల్దార్ ని అడగమని వివరణ ఇచ్చారు.తహసీల్దార్ బి. విజయ ను పంట నష్టపోయిన వివరాలు అడగగా ఆ వివరాలు సంబంధిత వ్యవసాయ అధికారుల దగ్గరే ఉంటాయని మా దగ్గర లేవని వివరణ ఇచ్చారు.దీనిపై వ్యవసాయ అధికారులను వివరణ కోరగా పంట నష్టపోయిన రైతుల జాబితా గవర్నమెంట్ కు పంపడం వరికే మా బాధ్యత, ఎవరికీ పరిహారం వచ్చింది, రానిదో మా దగ్గర వివరాలు లేవని సంబంధిత బ్యాంకులను సంప్రదించాలని చెప్పారు. ఇలా అధికారులు ఒకరిపై ఒకరు పొంతనలేని సమాధానాలు చెప్పడం వల్ల బాధిత రైతులకు న్యాయం జరిగే అవకాశం లేకుండా పోయింది. మేరక పొలాలకు, తోటలకు, బీడు భూములకు నష్టపరిహారం ఇస్తే వాస్తవ సాగుదారుల ఈ అధికారులు ఏమి మేలు చేస్తారని ఇప్పటికైనా సర్వే రిపోర్ట్ ను రైతులకు అందుబాటులో ఉంచాలని, వరద సహాయం ఎంతమందికి అందింది అందలేదు పూర్తి సమాచారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

# "యశోదా"లో ప్రపంచస్థాయి ప్రమాణాలతో గుండె జబ్బులకు చికిత్స

**• కరోనరీ యాంజియోగ్రామ్, యాంజియోప్లాస్టీ వంటి అదునాతన పద్ధతులు • పేస్ మేకర్, ఏఐసిడి ఇంప్లాంట్స్, సిఆర్టిడి ఇంప్లాంట్స్తో పాటు ఓసిటి గైడెడ్ వంటి అత్యాధునిక వైద్య సౌకర్యాలు • 64 సంవత్సరాల వయోవృద్ధురాలకు • అరుదైన గుండె ఆపరేషన్ తో సంపూర్ణ ఆరోగ్యం • హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ఎండీ, డిఎం (కార్డియాలజీ) డాక్టర్ రవికాంత్**

**ఖమ్మం, ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** హైదరాబాద్ సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన గుండె జబ్బులకు చికిత్స అందిస్తున్నామని, 64 సంవత్సరాల వయోవృద్ధురాలకు అరుదైన గుండె ఆపరేషన్ తో ప్రాణాపాయ స్థితి నుండి సంపూర్ణ ఆరోగ్యం అందించగలిగామని హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ఎండీ, డిఎం (కార్డియాలజీ) డాక్టర్ రవికాంత్ అన్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ఎండీ, డిఎం (కార్డియాలజీ) డాక్టర్ రవికాంత్ మాట్లాడుతూ.. ఖమ్మం ప్రాంతానికి చెందిన బేతల సుమిత్ర వయసు 64 సంవత్సరాలు. జూలై 2, 2023న గుండెకు సంబంధించిన వ్యాధితో క్రిటికల్ పరిస్థితిలో యశోద హాస్పిటల్ లో అడ్మిట్ అయింది. అరుదైన గుండె ఆపరేషన్ చికిత్సచేసి ఆమె ప్రాణాలు కాపాడమని పేర్కొన్నారు. గుండె వ్యాధుల విషయంలో ఇక నో టెన్షన్ 17 ఏండ్ల పాటు యశోదా ఆస్పత్రిలో గుండె వైద్యునిగా సుదీర్ఘ అనుభవంతో ప్రపంచస్థాయి ప్రమాణాలు, వైద్య సదుపాయాలతో గుండె జబ్బులతో బాధపడేవారు ఇక ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, వైద్యం నిమిత్తం హైదరాబాద్, చైన్నె, విజయవాడ, బెంగళూరు వంటి ప్రాంతాలకు పరుగులు పెట్టాల్సిన పనిలేదని.. హైదరాబాద్ లోని యశోదా ఆస్పత్రిలో 17 ఏండ్లు గా కార్డియాలజిస్ట్ సేవలు అందిస్తూ... ఎంతో మంది ప్రాణాలు కాపాడుతూ ముందుకెళ్తున్నానని అన్నారు. గుండె సంబంధిత వ్యాధులను నయం చేసేందుకు అత్యాధుని సౌకర్యాలు కరోనరీ యాంజియోగ్రామ్, యాంజియోప్లాస్టీ వంటి అదునాతన పద్ధతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కాంప్లెక్స్ యాంజియోప్లాస్టీలో ప్రధానంగా కాల్షియం రాయివలె ఉన్నచోట




ఆర్బిటాల్ ఎతరెక్టమీ, రోటాబ్లేషన్, ఇంట్రావెస్క్యూలార్ లిత్రెప్సి వంటి పద్ధతులను అవలంభించి కాల్షియం పేరుకుపోయిన చోట చికిత్స చేయడం జరుగుతుందన్నారు. వీటితో పాటు వై జంక్షన్ యాంజియోప్లాస్టి, లెఫ్ట్ మెయిన్ యాంజియోప్లాస్టి వంటివి సైతం అందుబాటులో ఉన్నాయి. పేస్ మేకర్, ఏఐసిడి ఇంప్లాంట్స్, సిఆర్టిడి ఇంప్లాంట్స్తో పాటు ఓసిటి గైడెడ్ వంటి అత్యాధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండడమే కాకుండా సుదీర్ఘ అనుభవంతో వీటిని చేయడం జరుగుతుందన్నారు. రాబోవు కాలంలో ఇదేవిధంగా తమ సేవలు కొనసాగుతాయని అన్నారు. ప్రభుత్వం కల్పించే హెల్త్ రియబర్స్మెంట్తో పాటు హెల్త్ ఇన్సూరెన్స్ల ద్వారా కూడా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.




## మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడి ప్రొటెక్షన్ గ్రూప్ కమాండర్ లొంగుబాటు

**హనుమకొండ, ఫిబ్రవరి 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీ గొత్తికొయ ఏరియా కమిటీ సభ్యురాలు, కేంద్ర కమిటీ సభ్యుడు కదారి సత్యనారయణ రెడ్డి ఆలియాస్ కొసా ప్రొటెక్షన్ గ్రూప్ కమాండర్ వంజెం కేషా ఆలియాస్ జిన్ని శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట లొంగిపోయింది.0ఈ లొంగుబాటుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ ఛత్తీస్‌గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా, పామెడ్ మండలం, రాసపల్లి గ్రామానికి చెందిన వంజెం కేషా తండ్రి హిడ్మా కూడా (ప్రస్తుతం ఇతను జైలులోవున్నాడు) మావోయిస్టు పార్టీలో పనిచేసేవాడు. దీనితో కేషా కూడా బాల్యంలో చైతన్య నాట్య మండలి పనిచేయడంతో మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులతో పరిచయాలు కావడంతో 2017లో పామెడ్ లోకల్ స్క్వాడ్ కమాండర్ గొట్టే కమల ద్వారా మావోయిస్టు పార్టీలో చేరిన కేషా రెండు సంవత్సరాలు పాటు పున్నెం జోగ అధ్వర్యంలో చైతన్య నాట్యమండలిలో పనిచేసింది. ఇదే సంవత్సరం కేషాను పార్టీ నాయకత్వం అబుజ్‌మడ్ ప్రాంతానికి బదిలీ చేసి కేంద్ర కమిటీ సభ్యుడు కదారీ సత్యనారయణ రెడ్డికి ప్రొటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా నియమించింది. 2021 సంవత్సరంలో కేంద్ర మవోయిస్టు నాయకత్వం కేషాను ఏరియా కమిటీ సభ్యురాలిగా నియమించడం జరిగింది. 2022 డిసెంబర్ వరకు ప్రొటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా పనిచేసి కేషా మరో మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యుడు రమేష్‌ను (ప్రస్తుతం మహరాష్ట్ర జైలులో వున్నాడు) వివాహం చేసుకోని ఉత్తర బస్తర్ డివిజన్లో కొద్ది కాలం పనిచేసింది. అనంతరం 2024 ఎప్రిల్ మాసంలో తిరిగి కంద్ర కమిటీ సభ్యుడు కదారి సత్యనారయన రెడ్డి ఆలియాస్ కొసా ప్రొటెక్షన్ గ్రూప్ మహిళా కమాండర్ బాధ్యతలు చేపట్టింది.

**పాల్పడిన నేరాల వివరాలు...** పార్టీలో పనిచేసిన సమయంలో కొహిలబేడా పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు పార్టీ సభ్యులతో కల్సి పోలీసులపై కాల్పులు జరపడంతో ఒక పోలీస్ అధికారి మరణించగా మరో పోలీస్ అధికారి తీవ్రంగా గాయబడిన సంఘటనతో పాటు, అబుజ్‌మడ్‌లో ప్రాంతంలో పోలీసులపై జరిపిన కాల్పుల్లో ఒక పోలీస్ అధికారి మరణించాడు. ఈ రెండు సంఘటనల్లో వనజం కేషే నిందితురాలు**లొంగుబాటుకు గల కారణాలు..** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టు పార్టీ సభ్యులకు అందిస్తున్న పునరావాస పథకాలకు అకర్షితులుకావడంతో పాటు, ప్రధానంగా తాను సురక్షితంగా లొంగుబాటు అయ్యేందుకు పూర్తి సహయ సహకారాలు అందిస్తామని వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారులు ఇచ్చిన వాగ్దనంతో పాటు ప్రస్తుతం మావోయిస్టు పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత రావడం, ఆరోగ్యం కుడా సహకరించక పోవడంతో కేషా లొంగిపోయిందని. పోలీసుల ఎదుట లొంగిపోయిన వంజెం కేషాపై 4లక్షల రూపాయల ప్రభుత్వ రివార్డు వున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

# పలుక లేని అక్షరం కాదు... పలకపై అక్షరం రాసి చూడు

**• మాతృభాష గొప్పతనం. విద్యార్థులకు బోధించడం ఉపాధ్యాయులకు గొప్ప వరం • నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం**

**తొర్రూరు ప్రతినిధి, ఫిబ్రవరి 21(పిసిడబ్ల్యూ న్యూస్):** అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం పురస్కరించుకొని టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా ఎంపీపీ ఎస్ దాట్ల పాఠశాలలో క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ అధ్యక్షతన విద్యార్థులకు మన తెలుగు ప్రాముఖ్యతను వివరించారు. పసిప్రాయంలో చదువు నేర్చుకునేందుకు తొలి అక్షరం దిద్దేది పలకపైనే. విద్యార్థులందరికీ ప్రథమ గురువు లు తల్లిదండ్రులే సరస్వతీ దేవాలయాలలో చిన్నారులకు పలకపై తొలి అక్షరాన్ని రాసిన తర్వాతే మాతృభాష ప్రారంభమవుతుంది. ఎంతో ఓర్పుతో ఉపాధ్యాయులు ఆ అనే అక్షరాన్ని విద్యార్థులచే రాసిన పలికిన మొదటి పలకు ఆ తో ప్రారంభమవుతుంది. అదే అక్షరంతో ఉపాధ్యాయులు మొదట నేర్చుకొని ఓర్పుతో తిరిగి ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించడం గొప్ప విషయం. మాతృభాష బోధన జరిగినట్లయితే విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకుంటారని మాతృభాష యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరుగుతుంది విద్యార్థులు మాతృభాషలోనే మాట్లాడాలని మనకు మాతృభాష తల్లిలాంటిదని దేశభాషలందు తెలుగు లెస్స అని నా నుడి నుండి ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడం జరుగుతుంది. టీచర్స్ క్లబ్ అధ్యక్షుడు చింతల నరేష్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్ అంతర్జాతీయ భాష దినోత్సవం మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వారి ఆర్థిక సహకారంతో పలకలను, తెలుగు కాపీ రైటింగ్ బుక్కులను అందజేశారు. నేటి ఈ ఉపాధ్యాయులు ఒకనాటి విద్యార్థులే అలనాడు ఆ లనాడు శ్రద్ధగా అక్షరాలను గ్రహించి తిరిగి విద్యార్థులకు బోధించడం వారికి ఇది ఎంతో గొప్ప వరం. ఈ కార్యక్రమంలో టీచర్స్ అధ్యక్షుడు చింతల నరేష్ మాట్లాడుతూ అంతర్జాతీయ భాషా దినోత్సవ శుభాకాంక్షలు అందరికీ అందజేశారు. విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకుంటారని మాతృభాష యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి వి సురేష్, కుమార్ కోశాధికారి ఎద్దు వెంకన్న, క్లబ్బు ప్రతినిధులు తోట రమేష్, రామయ్య, ఉపాధ్యాయులు షేక్ పాషా, అనిత, రవీందర్, కవిత, అపర్ణ, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.





# ధనస్వామ్య రాజకీయాలను ఓడించండి ఉద్యమ నాయకుడు అశోక్ కుమార్‌ను గెలిపించండి: టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై.అశోక్ కుమార్

**జగిత్యాల,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉపాధ్యాయ అధ్యాపక సంఘాలు బలపరిచిన కరీంనగర్ నియోజకవర్గ టిపిటిఎఫ్ టీచర్లఎమ్మెల్సీ అభ్యర్థి వై అశోక్ కుమార్ గెలుపు కోసం జగిత్యాల లో ఎస్ వి ఎల్ ఆర్ గార్డెన్ లో భారీసంఖ్యలో మద్దతుదారులతో శుక్రవారము సమావేశం జరిగింది. కరీంనగర్ నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ టిపిటిఎఫ్ అభ్యర్థి వై అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ సమానమైన నాణ్యమైన శాస్త్రీయమైన విద్య అందేలా ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు పోరాడుతానని అన్నారు విద్యారంగానికి ప్రభుత్వం బడ్జెట్లో 20% నిధులు కేటాయించేలా ఉద్యమిస్తానన్నారు అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చట్టసభలలో ప్రశ్నించే గొంతుకగా ఉంటానన్నారు విద్యారంగంలో కాంట్రాక్టు వ్యవస్థ రద్దు కోసం కేజీబీవీ టీచర్ల రెగ్యులరైజేషన్ కోసం గురుకుల మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానని ఏ రాజకీయ పార్టీ కండువా కప్పుకోకుండా విద్యారంగం ఉపాధ్యాయుల ఆజెండాగా పని చేస్తానని ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు. టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్, ఎస్ సి ఎస్ టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండల వెంకట్ గార్లు మాట్లాడుతూ విద్యా వ్యాపారం చేస్తూ కార్పొరేట్ శక్తిగా ఎదిగినటువంటి వ్యాపారులను ఉపాధ్యాయులు తిరస్కరించి, ఉపాధ్యాయులకు, సామాన్య ప్రజానీకానికి అనుబంధంగా పనిచేస్తూ ఉద్యమాలలో కొనసాగుతున్న



ఉద్యమకారుడైన వై అశోక్ కుమార్ ఉపాధ్యాయులు బీసీ ప్రతినిధిగా ఓటు వేసే గెలిపించాల్సినటువంటి సామాజిక అవసరాన్ని గుర్తించాలని కోరారు. గతంలో కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీలుగా గెలిచినవారు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి తొత్తులుగా మారి ఉపాధ్యాయులకు మోసం చేస్తున్నారన్నారు ఈ నియోజకవర్గంలో ఉన్న కొన్ని ఉపాధ్యాయ సంఘాలు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు విద్య వ్యాపారులకు టికెట్లు ఇచ్చి డబ్బుతో ఓట్లు కొందామని వస్తున్నారని ఉపాధ్యాయులు వారికి ఈసారి బుద్ధి చెప్పాలన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో వై అశోక్ కుమార్ గెలుపు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, విద్యారంగానికి అనివార్యత అని తెలిపారు. టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ విద్యారంగం మీద,ఉపాధ్యాయుల సమస్యల మీద అవగాహన ఉన్న వ్యక్తులను చట్టసభలకు పంపాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు . నల్గొండ నియోజకవర్గంలో గత ఆరేండ్లుగా టీచర్ల, విద్యారంగ సమస్యల మీద పోరాడానని,నల్గొండలో మరొక మారు నేను గెలుస్తున్నానని నాకు తోడుగా గత 30 ఏళ్లుగా నిజాయితీగా నీతిగా ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలపై పోరాడిన వై అశోక్ కుమార్ ను గెలిపించాలని కోరారు. ధనస్వామ్య రాజకీయాలను ఓడించండి ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు అశోకును గెలిపించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సీనియర్ ఉపాధ్యాయ నాయకులు సూద రాజేందర్, కిషన్ రావు,గుంటి ఎల్లయ్య సోదర సంఘాల బాధ్యులు అంబటి భూమేశ్వర్ శ్యాంసుందర్,రామిరెడ్డి,నరేందర్, శంకర్ బాబు,జి జగపతిరావు, రాష్ట్ర కార్యదర్శి బోగ రమేష్,ఆడిట్ కమిటీ కన్వీనర్ రఘుపతి యాదవ్ జగిత్యాల జిల్లా టిపిటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొక్కుల రామచంద్రం, ఎడ్ల గోవర్ధన్, జిల్లా నాయకులు గండి రాజయ్య, రాచమల్ల మహేష్, గొల్లపల్లి సత్యనారాయణ, పి శ్రీనివాస్ జె మనోహర్ వేముల సుధాకర్, డి అశోక్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

---

## డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో స్పందించిన ప్రయాణికులు

- కార్మికుల కోరిక మేరకు బస్సులను నడిపేందుకు ప్రయత్నిస్తాం
- దంతాలపల్లి బస్టాండ్ లోనికి సూర్యాపేట బస్సులు రావటం లేదని ప్రయాణికులు ఇచ్చిన ఫిర్యాదును పరిశీలిస్తాం





**తొర్రూరు ప్రతినిధి, ఫిబ్రవరి 21(పిసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు బస్సు డిపోలో శుక్రవారం ఏర్పాటుచేసిన డయల్ యువర్ డిఎం కార్యక్రమానికి ప్రయాణికుల నుండి మంచి స్పందన లభించిందని డిఎం పద్మావతి పేర్కొన్నారు. మొదటగా సూర్యాపేట నుండి హనుమకొండ కు వెళ్లాల్సిన పల్లె వెలుగు బస్సులు, ఎక్స్ప్రెస్ సర్వీసులు కూడా దంతాలపల్లి బస్టాండ్ లోనికి రావడం లేదని ప్రయాణికులు చాలామంది ఈ విషయాన్ని డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో వెల్లడించారని అన్నారు. ప్రయాణికులకు ఎందరికో సౌకర్యాన్ని కలిగిస్తున్న డ్రైవర్, కండక్టర్ ల పై చర్యలు తీసుకుంటామని ఒక తొర్రూర్ డిపో నే కాకుండా హన్మకొండ, సూర్యాపేట డిపో బస్సులు కూడా నడుస్తూ ఉన్నాయని ఆయా డిపో మేనేజర్లతో మాట్లాడటం జరుగుతుందని అన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం వేసిన బస్సులు బస్టాండ్ లోనికి రాకుండా వెళ్లడంపై ఇది సరైన పద్ధతి కాదని బస్సులను వేసిందే ప్రయాణికుల కొరకు అని గుర్తు చేశారు. మరికొందరు ప్రయాణికులు తొర్రూరు నుండి నరసింహుల పేట మార్గం ద్వారా ఖమ్మం వెళ్లేందుకు కొన్ని బస్సులు నడపాలని కోరినట్లు తెలిపారు. ప్రధానంగా హనుమకొండ ,తొర్రూర్ నుండి జాతీయ రహదారిపై ఖమ్మం వెళ్తున్నాయి అలా కాకుండా నరసింహుల పేట గ్రామంలో నుండి మరో మార్గం ద్వారా ఖమ్మం వెళ్లేందుకు బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరినట్లు పేర్కొన్నారు. తొర్రూరు బస్టాండ్ లోఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో దంతాలపల్లి వరకు వెళ్లే ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య ఎక్కువగా ఉన్నదని ఆ సమయంలో బస్సులు లేకపోవడం ప్రతి దినం ప్రయాణించే ప్రయాణికులు ఎంతో అసౌకర్యానికి గురవుతున్నామని పేర్కొన్నారు. ప్రయాణికులు తెలిపిన ప్రకారంగా వారి అసౌకర్యాన్ని సరి చేసే విధంగా చూస్తామని తోరూర్ బస్ డిపో మేనేజర్ పద్మావతి ప్రయాణికులు వారి స్పందనను తెలిపినందుకు డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అందజేశారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

- మార్చ్ 8 వ తారీకు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కు పోలీస్ అధికారులు రాజీ చేయదగ్గ పలు కేసులలో కక్షిదారులకు రాజికుదుర్చుకొనుటకు సహకారాన్ని అందించాలి: సంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21(పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ,రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్ట్ నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. భవాని చంద్ర ఈరోజు పోలీసు అధికారులతో వచ్చే నేల 8 వ తేదిన జాతీయ లోక్ అదాలత్ సందర్భం గా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర మాట్లాడుతు,రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు, భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు అన్నారు.క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమ తమ పై ఉన్నటువంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలి అన్నారు. న్యాయ వాదులు అందరు సహకారం అందించి ఈ జాతీయ లోక్ అదాలత్ ను సంగారెడ్డి జిల్లాలో విజయవంతం చేయాలనీ, కక్షి దారులకు పెద్ద మొత్తంలో నష్టపరిహారం వచ్చేలా కేసులు పరిష్కరించుకోవాలని తెలిపారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర తో పాటు ,మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కె.జయంతి, 2వ అదనపు జిల్లాసెషన్స్ జడ్జి డా.పి.పి.కృష్ణార్జున్, మూడవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి జి.సునీత, 4వ అదనపు జిల్లాసెషన్స్ జడ్జి లావణ్య, సీనియర్ సివిల్ జడ్జి ఎం.రాధా కృష్ణ చౌహన్,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ బి.రమేష్,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్.అనిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.ధన లక్ష్మీ, అదనపు పోలీసు సూపరింటెండెంట్ డి. సి.ఆర్.బి. సర్కిల్ ఇన్స్పెక్టర్, అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ మణెమ్మ, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్, పాల్గొన్నారు.

---

# విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తు కోసం ఒక గమ్యాన్ని ఏర్పరచుకొని దాన్ని కొరకు ఎన్ని అడ్డంకులు అయినా ఎదురుకొని ముందుకు సాగాలి

- తల్లిదండ్రుల కలలను సహకారం చేస్తూ రాబోయే పరీక్షలకు సంసిద్ధం కావాలి
- ఎన్ని అడ్డంకులు వచ్చిన ధైర్యంగా ఎదుర్కోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లత

**జగిత్యాల,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ మరియు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్ జగిత్యాల నందు చేపట్టిన నేను, నా గమ్యం, నా ప్రయాణం అనే ప్రేరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రాబోయే పరీక్షలకి చెడు ఆలోచనలకు తావివ్వకుండా పరీక్షలను ఏ విధంగా ఎదుర్కోవాలి మరియు ఒక గమ్యాన్ని ఏర్పరచుకొని చేదించి వారి యొక్క ఉన్నత శిఖరాలను ఏ విధంగా అధిరోహించాలి అని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో బాలురులతో పాటు బాలికలు కూడా అన్ని రంగాలలో వారి కంటే ముందున్నారని ప్రతి ఒక్కరు లక్ష్యాన్ని సాధించే దిశగా వెళ్లాలని




పేర్కొన్నారు. అంతే కాకుండా ఈ మధ్యకాలంలో సామాజిక పరిస్థితుల్లో ప్రభావాల వలన విద్యార్థులు దానికి ఆకర్షింపులకు గురై వారి యొక్క లక్ష్యాన్ని చేదించలేకపోతున్నారని, వాటన్నిటికీ దూరంగా ఉండి బంగారు భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఈరోజు ఇంటర్ మరియు డిగ్రి పిల్లలకు ప్రేరణ కల్పించడం కొరకు నేను నా గమ్యం నా ప్రయాణం అనే ఒక రోజు అవగాహన కార్యక్రమానికి వక్తలను ఆహ్వానించి వారిచే మోటివేషన్ క్లాసులను నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి బోనగిరి నరేష్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజకుమార్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సునీత, జిల్లా విద్యాధికారి రాములు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి హరీష్, కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీలత మరియు వక్తలు రాజేందర్ మరియు శృతి, డిసిపియు సిబ్బంది, కాలేజీ అధ్యాపకులు మరియు విద్యార్తులు తదితరులు పాల్గొన్నారు.



## రాజ లింగమూర్తి హత్య పై జ్యూడిషియల్ విచారణ జరిపించాలి

- మేడి గడ్డ అవినీతి పై కేసీఆర్, హరీష్‌లపై కేసు వేసిన రాజ లింగ మూర్తి హత్య రాజా కీయాలను ఖండించండి - తెలంగాణ ప్రజా ఫ్రెంట్ తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్ మెంతెన సంజీవరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగవెల్లి రాజా లింగమూర్తి సామాజిక బాధ్యతగా ప్రభుత్వ భూములు, ఫారెస్ట్ భూములు, శిఖం భూముల అన్యాక్రాంతం. పలు ప్రైవేటు సంస్థలపై న్యాయ పోరాటాలు చేస్తున్నారు. ఈ క్రమంలో రాజలింగమూర్తిపై 18 కేసులతో పాటు పీడీయాక్ట్ నమోదైంది. హైకోర్టును ఆశ్రయించడంతో 98రోజులు జైలు జీవితం గడిపారు,గత అసెంబ్లీ ఎన్నికల ముందు లక్ష 35 వేల కోట్లతో కట్టిన మేడిగడ్డ ప్రాజెక్ట్ అవినీతి జరిగిందని, నాణ్యతా లోపంతో నిర్మించడంతోనే బ్యారేజీ కూలిపోయిందని ప్రాజెక్టు ఖర్చుపెట్టిన రూ.లక్షల కోట్లు రికవరీ చేసేంత వరకు న్యాయ పోరాటం చేస్తానని జనవరి 2024న మీడియాకు వెల్లడించారు. ఈ విషయమై పిటీషన్ వేయగా భూపాలపల్లి జిల్లా కోర్టు స్వీకరించింది. అప్పటి సీఎం కేసీఆర్, హరీష్ రావు, రజత్ కుమార్, స్మితాసభర్వాల్, హరిరామ్, శ్రీధర్, మెగా కృష్ణారెడ్డి, ఎల్అండ్టీ కంపెనీ ఎండీ సురేష్ కుమార్ జిల్లా కోర్టు ద్వారా సమన్లు పంపించారు. వారి తరుపున న్యాయవాదులు హాజరు అయ్యారు,ప్రస్తుతం టిఆర్ఎస్ నాయకులు అనేకసార్లు కేసును విత్ డ్రా చేసుకోమని ప్రలోభాలకు గురి చేశారు ప్రలోభాలకు లొంగక పోవడం వలన నడి రోడ్డు పై ప్రాణం తీశారు. హత్యకు కేసీఆర్, కేటీఆర్ సూచనలతో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి, హరిబాబు, రేణుకుంట్ల కొమురయ్య, సంజీవ్, రవిలు కుట్ర చేసి చంపారని తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆరోపింపిస్తుంది, ఈ హత్య పైన జ్యూడిషియల్ విచారణ జరిపించాలి కారకులైనవారిపైనకఠిన చర్యలు తీసుకుని రాజలింగమూర్తి కుటుంబానికి న్యాయం చేయాలి" అని తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.ఇట్లు తెలంగాణ ప్రజా ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర కమిటీ

## పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21(పీసీడబ్ల్యూ న్యూస్):** పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చీఫ్ సూపరింటెండెంట్లను ఆదేశించారు.పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం పదవ తరగతి పరీక్షలపై చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లకు ఓరియంటేషన్ శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూపరింటెండెంట్లు ప్రతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించాలని, అక్కడ అన్ని వసతులను పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి గదిలో ఫ్యాన్లు, లైట్లు ఉండేలా చూడాలని, మరుగుదొడ్లు వినియోగంలో ఉండాలని అన్నారు. విద్యార్థులందరికీ తాగునీరు వసతి కల్పించాలని తెలిపారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి పరీక్షా కేంద్రంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తామని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పరీక్షకు ముందు ప్రతి విద్యార్థికి ఓఆర్ఎస్ ద్రావణం అందించాలని సూచించారు. గుర్తింపు పొందిన వారు మినహా పరీక్ష కేంద్రంలోకి ఎవరినీ అనుమతించరాదని ఆదేశించారు. ఇన్విజిలేటర్లు గంట ముందు కేంద్రానికి చేరుకోవాలని అన్నారు. విద్యార్థులు కూర్చోవడానికి మంచి ఫర్నిచర్ వాడాలని, మాల్ ప్రాక్టీస్ కి అవకాశం ఇవ్వరాదని తెలిపారు. దివ్యాంగులు పరీక్ష రాసేందుకు సౌకర్యవంతమైన ప్రదేశాన్ని ఎంపిక చేయాలని అన్నారు. వీలైన చోట్ల ఎంట్రీ, ఎగ్జిట్ ఒకే గేటు నుంచి ఉండేలా చూడాలని అన్నారు. నిబంధనలు అనుసరించి 10వ తరగతి పరీక్షలు సాఫీగా సాగేలా చూడాలని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.



# విప్లవ పార్టీ నిర్మాణానికి కృషి చేయండి

● పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసిన సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్ ● ఇకమీదట పార్టీ అనుభంద ప్రజా సంఘాలు పాత పేర్లతోనే కొనసాగించాలని తీర్మానం ● ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా 115వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినాన్ని ఎత్తిపట్టాలని పిలుపు

**సూర్యపేట, ఫిబ్రవరి-21(పీసీడబ్ల్యూ న్యూస్):** విప్లవం విందు బోజనం కాదని, అది ఎన్నో కష్ట నష్టాల గుండా కొనసాగే పోరాటం అని, అలాంటి పోరాటానికి బలమైన విప్లవ సిద్దాంతంపై ఆదారపడిన విప్లవ పార్టీ నిర్మాణ అవసరాన్ని గుర్తించి, తీవ్రంగా శ్రమించాలని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్ శుక్రవారం రోజు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. పార్టీ అధికార ప్రతినిధి బుద్ధ సత్యనారాయణ అధ్యక్షతన 2025, ఫిబ్రవరి-21న సూర్యపేటలో పార్టీ ముఖ్యుల సమావేశం జరిగింది. సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన, సిపిఐ(ఎం.ఎల్) రాంచంద్రన్, సిపిఐ(ఎం.ఎల్) క్రాంతి మూడు విప్లవ సంస్థలు సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీగా ఐక్యమై డిసెంబర్-31, 2024 నాటికి సంవత్సరం పూర్తయిందని ప్రబాకర్ వెల్లడించారు. వ్యక్తిగత రాజకీయ అవకాశవాదులను, పదవి వ్యామోహా పరులను పార్టీ నుండి తొలగించడం వలన నేడు చంద్రపుల్లారెడ్డి పార్టీ బలమైన పార్టీగా నిలిచిందని పేర్కొన్నారు. పార్టీ, ప్రజాసంఘాల అభివృద్ధిలో ప్రతి పార్టీ సభ్యుడు కష్ట పడుతున్నాడని వెల్లడించారు. ఐక్యతలో బాగంగా సంవత్సరం కిందట పార్టీ ప్రజా సంఘాలకు ముందు "భారత" అని నిర్ణయించామని, మేదావులు, సానుభూతి పరుల సూచనల మేరకు ఇకమీదట ప్రజా సంఘాల ముందు భారత అనే పదాన్ని తొలగించి, పాత పేర్లతోనే ప్రజాసంఘాలను కొనసాగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఏదైన సరే ఆచరణ ద్వారానే సాధ్య మవుతుందని అన్నారు. అందులో బాగమే ఈ మార్పు అని పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్రమోదీ, అమిత్ షాల బీజేపీ ప్రభుత్వం ఆదివాసి ప్రజలపై కక్ష గట్టి, మావోయిస్టుల పేరుతో అంతిమ యుద్దాన్ని ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. అంతిమ యుద్ధం ప్రజలదే కానీ, నరేంద్రమోదీ, అమిత్ షాలది కాదని ఎండగట్టారు. ఇలాంటి క్రమంలో అడవిలో ఉన్న అపారమైన నిది, నిక్షేపాలను బడా కార్పొరేట్ సంస్థల పెద్దలైన ఆదానీ, అంబానీలకు దోచిపెట్టే కుట్రలో బాగమే ఆదివాసులను, మావోయిస్టులను ఎన్ కౌంటర్ పేరుతో వందలాదిమందిని కాల్చి చంపుతున్నదని అన్నారు. 2026, జూన్ లోపల మావోయిస్టు రహిత దేశంగా మారుస్తామని మతతత్వ కాషాయ ప్రభుత్వం కలలు గంటుకున్నదని, ఆకలి, దారిద్ర్యం, నిరుద్యోగం ఉన్నంత కాలం నగ్జల్ బరి పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయనే విషయాన్ని నరేంద్రమోదీ, అమిత్ షాలు గుర్తించాలని కోరారు. ఇప్పటికైన ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలకు తెరలేపాలని డిమాండ్ చేశారు. 115 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం మార్చి-8ని, ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా ఎత్తిపట్టాలని మల్లెపల్లి ప్రబాకర్ పిలుపునిచ్చారు. ఈపై కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కన్వీనర్ షేక్ షావలి, పీఓడబ్ల్యూ(విముక్తి) జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ, తెలంగాణ రైతు-కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్దపల్లి ఎంపి

**రామగిరి,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పెద్దపల్లిలో మాజీ జెడ్పిటిసి బండారి రామ్మూర్తి ఇంట్లో నిర్వహించిన శుభకార్యానికి హాజరై,సెంటనారి కాలనీ ఫంక్షన్ హాల్ లో కళ్యాణ్,రాణి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన కొత్త దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.వారి దాంపత్య జీవితం ఆనందంగా కొనసాగాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రజాప్రతి నిధులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేటిదొడ్డి మండల తహసీల్దార్ హరికృష్ణకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎంఆర్ పిఎస్ నాయకులు

**గద్వాల,ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కే టి దొడ్డి మండల కేంద్రానికి బదిలీపై వచ్చి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ హరికృష్ణ సార్ ని మర్యాద పూర్వకంగా కలిసి,సన్మానం చేయడం జరిగిందిఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శివశంకర్ సార్,ఎం ఆర్ పి ఎస్ మండల ఇంచార్జి గువ్వలదిన్నెజంబయ్య, మండల సీనియర్ నాయకులు మసీదుతాయప్ప, నక్కలి నర్సింలు, తప్పమాల్లమాశప్ప.



# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

**- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**హనుమకొండ, ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై 24 జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలని ఆయన సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను జిల్లాల్లో పకడ్బందీగా అమలు చేయాలని, డబ్బు, మద్యం, ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని, క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో ఎప్పటికప్పుడు దాడుల నిర్వహిస్తూ వీటిని నిరోధించాలని అధికారులకు తెలిపారు. టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగే ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన మేర సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని, పోలింగ్ కేంద్రాలకు సంబంధిత అధికారులు వెళ్లి క్షేత్రస్థాయిలో



ఏర్పాట్లు తనిఖీ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అక్కడ సీసీ కెమెరాలు లేదా నిరంతరాయంగా వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన మేర పోలింగ్ సామాగ్రి, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ బాక్స్ అ%శీ%దేవిధంగా చూడాలని, వీటి తరలింపుకు అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు అందించాలని ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని , ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తీసుకొని రావాలని, పోలీస్ భద్రతతో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో జిల్లాలో 24 పోలింగ్




కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అందుకు సంబంధించిన ప్రాథమిక సౌకర్యాలు కల్పనలో భాగంగా త్రాగునీరు మరియు సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, శాంతిభద్రతల పరిరక్షణ గాను పోలీస్ శాఖచే తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సిబ్బందికి పాసులు జారీ చేయడం జరిగిందని, రెండు దఫాలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి పోలింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మరొకమారు ప్రాథమిక సౌకర్యాల మరియు పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఏర్పాట్లను సిబ్బందిచే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా పోలింగ్ బాక్స్ తరలించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్‌కి అనుగుణంగా బడ్జెట్లో కేటాయింపులు...

● సమ్మిళిత అభివృద్ధి.. పెట్టుబడుల సాధనే లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన....

● 12 లక్షల వరకు పన్ను మినహాయింపు కోట్లాదిమందికి ఊరటనిచ్చే విషయం...

● ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి....

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21(పీసీడబ్ల్యూ న్యూస్):** 2047 నాటికి వికసిత్ భారత్ (అభివృద్ధి చెందిన భారతదేశం) లక్ష్యానికి అనుగుణంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని , దేశ స్థితిగతిని మార్చే విధంగా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని, త్వరిత, సమ్మిళిత, అభివృద్ధి, పెట్టుబడుల సాధన లక్ష్యంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అద్భుతమైన బడ్జెట్ రూపొందించారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, పార్లమెంటు సభ్యులు దగ్గుపాటి పురందరేశ్వరి అన్నారు. 2025- 2026 కేంద్ర బడ్జెట్ పై శుక్రవారం రోజున కరీంనగర్లోని వైశ్య భవన్లో మేధావులతో సదస్సుకు పురందరేశ్వరి ముఖ్యఅతిథిగా హాజరైమాట్లాడారు. రక్షణ , విద్య, వైద్యం, వ్యవసాయం, స్కిల్ డెవలప్మెంట్ ల కు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. రక్షణ రంగానికి 6 లక్షల 80 వేల కోట్లు, హొం మంత్రిత్వ శాఖకు రెండు లక్షల 33 వేల కోట్లు, వ్యవసాయ రంగానికి రెండు లక్షల 75 వేల కోట్లు , వైద్యానికి 96 వేల కోట్లు, విద్యకు 50 వేల కోట్లు ఇలా ప్రతి ఒక్క ప్రధాన రంగానికి అద్భుతమైన కేటాయింపులు ఈ బడ్జెట్ లో జరిగాయన్నారు. ముఖ్యంగా 12 లక్షల వరకు ఇన్కమ్ టాక్స్ లేదనే ప్రకటన కోట్లాదిమంది కి సంతోషాన్ని ఇచ్చిందన్నారు. గరీబి హటావో నినాదంతో దేశాన్ని దశాబ్దాలు ఏలిన కాంగ్రెస్ పేదరికాన్ని నిర్మూలించలేకపోయిందన్నారు. గత పదేళ్ల మోడీ ప్రభుత్వ పాలనలో సాధించిన అభివృద్ధి, సంస్కరణలతో దాదాపు 25 కోట్ల మంది పేదరికం నుండి బయటపడ్డారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అభివృద్ధి మందగించిన భారత్ మెరుగైన పనితీరు సాధించిందన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీట , అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు.



ఉచిత రేషన్ బియ్యం, గ్రామీణ ఉపాధి హామీ పనులునిధులతో డంపు యార్డ్ నిర్మాణాలు, సిసి రోడ్లు, డ్రైనేజీలు , స్వచ్ఛభార త్ ద్వారా గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం , పల్లె ప్రకృతి వనాలు , ప్రతి గ్రామంలో వీధి దీపాలు, పంట నష్ట పరిహారం కింద పసల్ బీమా యోజన, మహిళలకు ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ యోజన పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు , ప్రధానమంత్రి మాతృ వందన యువజన ద్వారా గర్భిణీ స్త్రీలకు సహాయం, దేశంలోని ప్రతి ఒక్కరికి బ్యాంక్ అకౌంట్ ను కల్పించాలనేఉద్దేశంతో జన్ ధన్ యోజన ( జీరో అకౌంట్స్) తీసుకువచ్చి , ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి భీమా యోజన స్కీంలను అమలు చేస్తూ, నేరుగా ప్రతి సంక్షేమ ఫల మొత్తాన్ని బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందన్నారు. అలాగే ఆడపిల్లల భవిష్యత్తు కోసం సుకన్య సమృద్ధి యోజన, పీఎం కిసాన్ సమ్మన్ నిధి యోజన, పీఎం కిసాన్ మన్ ధన్ యోజన బ్యాంకు ద్వారా 60 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కూలీలకు పింఛన్ పొందే పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, సంసద్ ఆదర్శ గ్రామ యోజన , రాష్ట్రీయ గ్రామీణ అజీవక మిషన్, ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వారా నిరుద్యోగులకు స్కిల్స్ కొరకు దేశవ్యాప్తంగా ఉచిత ట్రైనింగ్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ప్రతి ఒక్కరిఇంటి కల నెరవేర్చడం, ప్రధానమంత్రి ముద్ర యోజన ( చిన్న వ్యాపారుల రుణం కోసం), అటల్ పెన్షన్ యోజన , ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంతో 18 కులాలు 14 చేతివృత్తుల వారికి లబ్ధి చేకూర్చే ప్రోగ్రాం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. అలాగే స్టార్టప్, (మేకింగ్ ఇండియా ప్రోగ్రాం ) ద్వారా అంకుర పరిశ్రమలు, సర్వీస్ రంగాలకు తగిన ప్రోత్సాహం, నేషనల్ లబ్లీ స్టాక్ మిషన్ , నాన్ అగ్రికల్చర్ (డైరీ, కోళ్ల, ఫిష్ యూనిట్లకు 50 లక్షల సబ్సిడీ తో) కార్యక్రమాలు, రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం ద్వారా స్వదేశీ ఆవుల రక్షణ , జాతుల అభివృద్ధి కొరకు, పాల ఉత్పత్తుల



పెంపుదల కొరకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీలు అందిస్తుంది అన్నారు. లేబర్ ఇన్సూరెన్స్, ఈ శ్రమ్, హెల్త్ ఇన్సూరెన్స్, ఆయుష్మాన్ భారత్ లాంటి స్కీంలతో ప్రజల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేసిందన్నారు. అలాగే రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు , బలహీన వర్గాలు, దళిత, గిరిజన, మైనార్టీ, నిరుద్యోగుల సంక్షేమం, అభివృద్ధికోసం అనేక పథకాలను తీసుకువచ్చి , వారందరికీ చేయూతనిస్తోందన్నారు. పదేళ్ల సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే ప్రస్తుతం బడ్జెట్లో మరిన్ని కొత్త పథకాలను ప్రకటించిందన్నారు . పప్పు ధాన్యాల ఉత్పత్తికి, పండ్లు కూరగాయల ఉత్పత్తికి పీఎం దన్ దాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని పైలట్ ప్రాజెక్టు కింద కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తుందన్నారు. అలాగే కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి 3 లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, క్యాన్సర్ తో పాటు 36 రకాల ప్రాణం తగ్గ వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ పై కష్టం డ్యూటీ మినహాయించడం , ప్రభుత్వాసుపత్రిలో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం , క్యాన్సర్ పేషెంట్లకు అవసరమైన మందులు చావుకోగా లభించే విధంగా బడ్జెట్లో కేటాయింపులు చేశారన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో సంపదను సృష్టించడం కోసం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత మెరుగుపరచడానికి, మహిళల అభివృద్ధి కోసం బడ్జెట్లో తగిన నిధులు కేటాయించారని తెలిపారు. దేశంలోని అన్ని వర్గాలను సంతృప్తిపరిచే విధంగా బడ్జెట్ ఉందన్నారు. కానీ తల పేరుతో ప్రజలను మాయం చేసే వాళ్లకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు మింగుడు పడడం లేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు ప్రతిపక్షాలకు, కొన్ని వర్గాలకు భయం కలిగించిందన్నారు. ఇట్టి సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, వికసిత్ భారత్ బడ్జెట్ ప్రోగ్రాం స్టేట్ కోఆర్డినేటర్ గంగిడి మనోహర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే బుడిగే శోభ, జిల్లా అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి, తాజా మాజీ మేయర్ సునీల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం కరపత్రాలు ఆవిష్కరించిన ఆదివాసి మహిళ సంఘం

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోనీ ప్రెస్ క్లబ్ యందు ఆదివాసి మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవం మరియు సభ కరపత్రాలు విడుదల. చేసిన ఆదివాసి మహిళ సంఘం నాయకులు ఈ సందర్భంగా గోడం రేణుక ఉయికా ఇందిర మాట్లాడుతూ వచ్చేనెల తేదీ 8,03,2025 న అదిలాబాద్ జిల్లా మవల మండలం కొమరం భీమ్ కాలనీ లో అంతర్జాతీయ శ్రామిక మహిల దినోత్సవం మరియు సభను ఆదివాసి మహిళా సంఘం తుడుం దెబ్బ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది ఆకాశంలో సగం భూమిలో సగం ప్రపంచంలో సగభాగమైన స్త్రీ ఆధునిక యుగంలో కూడా వివక్షతకు గురవుతూనే ఉంది తరాలు మారిన మహిళ తలరాతలు మారలేదు స్త్రీ చరిత్ర లేనిదే ప్రపంచ మార్పు లేదు ఆదివాసి స్త్రీ రక్తం చుక్క రాని చరిత్ర అంటూ లేదు అడుగడుగునా స్త్రీల బలహీనతలను బానిసగా మార్చి మతాల ముసుగులో మను ధర్మం కన్ను సన్నల్లో మన దేశం మహిళను అణిచి వేస్తూనే ఉంది ప్రపంచ సామ్రాజ్యవాద విష సంస్కృతిలో అంగడి సరుకుగా అంగాలను వ్యాపారం చేస్తూ పురుషాదిక్యత కొనసాగుతుంది పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు తాము విలాస వ్యాపార వస్తువులను కాదు మేము కూడా సంఘజీవులు దేనిలో తక్కువ కాదు అంటు 28, 2, 1909,న శ్రామిక




మహిళలకు జీవించే హక్కు కల్పించాలని డిమాండ్ తో మొదలైనవి అమెరికా దేశంలో ప్రారంభమై రస్య జర్మనీ డెన్మార్క్ ప్రపంచమంతటా పోరాటాలు కొనసాగినాయి మహిళ లోకం గొంతెత్తి న రోజు అదే ఫిబ్రవరి 1909 రోజు తర్వాత,1910 రెండవ శ్రామిక మహిళ అంతర్జాతీయ సదస్సులో క్లార జెట్కిన్ మహిళలకు పనిచేసే ప్రదేశాల లో మెరుగైన సౌకర్యాలు శ్రమకు తగ్గ వేతనం పని గంటలు తగ్గించాలని వివక్షత అసమానతలు వ్యతిరేకంగా ఓటు హక్కు కోసం పోరాడారు ఆకలితో అసమానలతో చావడం కన్నా పోరాడుతూ చావడమే మేలు అన్నారు ఈ నినాదం ప్రపంచాన్ని కదిలించింది అన్నారు అంతర్జాతీయ వీధుల్లో చర్చకు వచ్చింది మహిళల ఐక్యతను పెంపొందించడానికి ఒక వేదిక కావాలని ప్రపంచ దేశాలు మహిళా దినోత్సవం రోజును ప్రకటించాలని పిలుపునివ్వడం జరిగింది తేదీ 1997 న ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సభ్య దేశాలు జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగింది అప్పటినుండి మహిళా లోకం అంతా మహిళ దినోత్సవం జరుపుకుంటున్నారు ఈ సభల నుండి పిలుపునిస్తూ భూమి బుక్తి విముక్తి తో పాటు స్త్రీల సమస్యలు సామాజిక సమస్యలు ముడిపడి ఉన్నాయని దోపిడీ దౌర్జన్యం మోసాలు మూలాలను గుర్తించకుండా స్త్రీ విముక్తి కాజాలదని సమాజం మార్పు రాదని సమానత్వపు హక్కు లు అందవు కాబట్టి పీడిత ప్రజల విముక్తి కోసం పోరాటాలకు భాగ్య స్వాములవుతూ ప్రాణ త్యాగం చేసిన వీరనారులు రాణి దుర్గావతి సమ్మక్క సారలమ్మ సావిత్రి బాయి పూలే రంగవల్లి పద్మక్క బెల్లి లలిత భూమి బుక్తి విముక్తి కై పోరాడిన వీరవనితలు కండేలా మల్లక్క వెట్టి ఇస్రు బాయి ప్రాణ త్యాగాలను గుర్తించి మహిళ లోకం మేలుకొని ముందుకు సాగాలి వారి ఆశయ లక్ష్యం ప్రపంచ మహిళల హక్కులు స్వేచ్ఛ సమానత్వం పీడిత దళిత బహజను మైనార్టీ ఆదివాసి మహిళలపై మనదేశంలో ప్రతిరోజు ఏదో ఒకచోట లైంగిక అత్యాచారం హత్య వరకట్నం కోసం పరువు కోసం ప్రేమ కోసం యాసిడ్ కిరోసిన్ మంటల్లో కాలిపోతూనే ఉంది అణచివేత గృహ హింస జరుగుతూనే ఉంది దీనికి తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలు తక్కువేమీ కాదు ఆదివాసి ప్రాంతాల్లో మహిళలపై అధికారికంగా అత్యాచారాలు హత్యలు పచ్చని అడవుల్లో ఎర్రని రక్తపు మరకలు కనిపిస్తాయి మాట్లాడే గొంతుకులను నొక్కడం కష్టాలు కన్నీళ్లు రాని రోజు అంటూ లేదు నిత్యకృతంగా మారింది ఆదివాసి ప్రాంత స్వయంప్రతి ప్రతికై నేత్తుటి సాక్షిగా రాజ్యాంగ హక్కుల రక్షణకు ఉద్యమాలు చేసినారు ఆదివాసి అస్తిత్వం కాపాడుకునే సమస్య ఏర్పడిందిఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:- గోడం రేణుక ఆదివాసి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు,ఉయిక ఇందిర ఆదివాసీ మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు, సోయం లలిత ఆదివాసి మహిళా సంఘం డివిజన్ ఉపాధ్యక్షురాలు, సోయం సుమన్ భాయ్ ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్, వెడమ మానుకు బాయి, సిడం రూపా బాయి, చకటి అనసూయ, కలబాయి, మంగళ కనక తదితరులు పాల్గొన్నారు.